ఈనాడు

తూర్పుగోదావరి

శుక్రవారం 11 ఆగస్టు 2017 16 పేజీలు

ఆకాశ మార్గాన సత్యగిరి వీక్షణ

- విశాఖ-అరకు-అన్నవరానికి హెలీ టూరిజం విస్తరణపై వుడా దృష్టి
- ప్రణాళిక సిద్ధం చేసిన అధికారులు

న్యూస్‌టుడే, అన్నవరం

హెలికాప్టర్‌లో ప్రయాణిస్తూ ఆకాశమార్గాన అన్నవరం అందాలను వీక్షించే అవకాశాన్ని భక్తులు, పర్యాటకులకు కల్పించేందుకు వుడా (విశాఖ నగరాభివృద్ధి సంస్థ) ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ముందుగా విశాఖపట్నంలో హెలీ టూరిజాన్ని ప్రారంభించి అనంతరం అరకు, అక్కడి నుంచి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అన్నవరానికి దీనిని విస్తరించాలని సంకల్పించింది. వుడా, మరో సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు తెలిసింది. దీనిపై హెలీ టూరిజం అధికారులు, వుడా ఉపాధ్యక్షుడు (మిగతా 7లో)



తొలి ఘట్టం సమాప్తం

- కాకినాడ నగరపాలక ఎన్నికల్లో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- చివరి రోజు 381 నామినేషన్లు, మొత్తం నాలుగు రోజుల్లో 493 దాఖలు
- తెదేపా, భాజపా మధ్య ఇంకా కుదరని సర్దుబాటు
- బలమైన అభ్యర్థుల కోసం వైకాపా సర్వే



కాకినాడలో గురువారం నామినేషన్ దాఖలుకు వెళ్తూ ఓటరుకు పాదాభివందనం చేస్తున్న 28వ డివిజన్ తెదేపా అభ్యర్థి సుంకర వాణి



28వ డివిజన్‌లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు భర్త, దివ్యాంగుడైన మరిదితో వస్తున్న యర్రంశెట్టి సునీత

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల్లో తొలి ఘట్టం ముగిసింది. ఈనెల 7వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల దాఖలు ప్రక్రియ గురువారంతో సమాప్తమైంది. చివరి రోజు 381 నామినేషన్లు దాఖలయ్యాయి. నగరపాలక సంస్థలో ఎన్నికలు జరగనున్న 48 డివిజన్లలో నాలుగు రోజుల్లో మొత్తం 493 నామినేషన్లు దాఖలయ్యాయి. గురువారం ఉదయం నుంచే నగరంలో సందడి నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు అట్టహాసంగా ఊరేగింపుతో నామినేషన్ కేంద్రాలకు చేరుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల లోపు ఆశావహులంతా తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఒకే అభ్యర్థి రెండు, మూడు డివిజన్లలో కూడా నామినేషన్లు వేయడం విశేషం. 14వ డివిజన్‌లో చివరి క్షణంలో ఎమ్మెల్యే కొండబాబు తన సోదరుడి కుమారుడు ఉమతో నామినేషన్ వేయించారు. నామినేషన్ల సందర్భంగా గౌరీశంకర్‌పేటలో తెదేపా, వైకాపా కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. మేయర్ స్థానాన్ని ఆశిస్తున్న కొందరు అభ్యర్థులు, వారికి మద్దతుగా నేతలు, కార్యకర్తలు తమ బలాన్ని చాటుకునేందుకు ప్రదర్శనగా వచ్చి నామినేషన్లు వేశారు. ఈ ఎన్నికల్లో తెదేపా, భాజపా మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. మొత్తం 48 డివిజన్లలో 26 డివిజన్లు తమకు కేటాయించాలని భాజపా కోరగా దీనికి తెదేపా నేతలు అంగీకరించలేదు. భాజపాకు ఎక్కువ స్థానాలు ఇస్తే పార్టీకి నష్టం కలుగుతుందన్న భావన తెదేపా నేతల్లో వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు సఫలం కాలేదు. గురువారం ఉదయం, సాయంత్రం రెండు దఫాలు ఇరు పార్టీల నేతలు పొత్తుపై చర్చించారు. అయినా సీట్ల కేటాయింపులో స్పష్టత రాలేదు. శుక్రవారం మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని భాజపా నేత, దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తెలిపారు. భాజపా రెండంకెల సీట్లు కోరుతుండడం వల్ల వారికి కేటాయించే సీట్లపై కసరత్తు చేసి ఇద్దరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. మరోవైపు తెదేపా అభ్యర్థుల ఎంపికపై కూడా ఇంకా స్పష్టత రాలేదు. బలమైన అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఆ పార్టీ నేతలు డివిజన్ల పరిధిలో గురువారం కూడా సర్వే నిర్వహించారు. మరోవైపు పార్టీ అభ్యర్థిత్వాలను ఆశిస్తున్న ఆశావహుల్లో ఎక్కువ మంది గురువారం నామినేషన్లు వేశారు. ప్రస్తుతం (మిగతా 7లో)



30వ డివిజన్‌లో వైకాపా కార్యకర్తల ప్రదర్శన



ఉపాధికి ఊతం

- జిల్లాకు అందుతున్న పారిశ్రామిక సదస్సుల ఫలాలు
- పలు సంస్థలు ఉత్పత్తులు ప్రారంభించేలా అధికారుల చర్యలు
- అడ్డంకులను అధిగమించేందుకు తోడ్పాటు

ఈనాడు, రాజమహేంద్రవరం

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ స్థాయిలో నిర్వహిస్తున్న పారిశ్రామిక సదస్సుల ఫలాలు జిల్లాకు క్రమంగా అందుతున్నాయి. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి అపారమైన అవకాశాలున్న నేపథ్యంలో యంత్రాంగం పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారికున్న అడ్డంకులను తొలగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. కలెక్టర్ కార్తికేయ మిశ్రా ప్రతి సోమవారం పారిశ్రామిక, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షిస్తూ వారి సమస్యల పరిష్కారంపై దృష్టి నిలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 2017-18 (మిగతా 7లో)



పెద్దాపురం వద్ద ఏర్పాటు చేస్తున్న వంట నూనె, గోధుమ పిండి ఉత్పత్తి యూనిట్‌లో యంత్రాల అమరిక

లోపల...

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Jubilee Inst. of Fashion Design Offering: District wise Franchisee. Start u r own Institute. Low Invest. Ph: 8897375861.

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభ మష్రూమ్స్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, వైజాగ్, ✆ 77940 62711.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ హైడ్రాలిక్ మిషన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. శ్రీ లలిత కుటీర పరిశ్రమ, పెద్దాపురం. ✆ 99853 82950. (నో ఛార్జెస్).

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ Cell: 91548 29851.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు(మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

ఆర్గానిక్ కంపెనీ కొరకు మండలం/ తాలూకా స్థాయిలో Stock పాయింట్ కావలెను. Rent + జీతం + కమీషన్ (4000/- + 12,000 + 5%) కలదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

ఉద్యోగులు, నిరుద్యోగులు, చిరుద్యోగులు, రిటైర్ అవుతున్న, LIC, చిట్‌ఫండ్ ఏజెంట్స్, గ్రూప్ లీడర్స్, P/F టైమ్ రూ.20 వేల నుండి ఆపైన సంపాదించే అవకాశం. ✆ 83412 40163.

EDUCATION

SCHOOLS & COLLEGES

Wanted Teachers Nursery to 7 Classes for All Subjects Srinivasa Vidyalaya E/M School Torredu. 9618222244

DISTANCE EDUCATION

ONE SITTING/ Year wise 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech. SV, Rjy. ✆ 78424 24824, Kkd: 96662 42513.

FINANCIAL SERVICES

SHARES

మంచి రాబడిగల ఆగ్రో షేర్స్ లభించును. కనీస పెట్టుబడి రూ. 5 వేలు. పూర్తి వివరాల కొరకు సంప్రదించగలరు. సెల్: 85005 23809.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు



కలగంటి వీరవెంకట్రావు
వయస్సు: 45 సం॥లు, పెద్దాడ, KKD

పై ఫొటోలోని వ్యక్తి ఇంటిలోని వారిపై అలిగి ఎక్కడికో వెళ్లిపోయినారు. (JUNE-7) ఛామనఛాయ కలర్, వైట్ షర్ట్, ఫ్యాంట్‌తో ఉన్నారు. ఆచూకీ తెలిసినవారు ఈ క్రింది నెం.కి తెలుపగలరు.

99123 14492
77939 35025

REAL ESTATE

FLAT FOR SALE

రాజమండ్రిలో 2BHK 16 లక్షలు, విజయవాడలో 2BHK 25 లక్షలు. గేటెడ్ కమ్యూనిటీ 80% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. Cont: కోటేశ్వరరావు. సెల్: 93949 99945.

A.P. నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/- మాత్రమే. ✆ 0863 2261313, 94904 51313.

HOUSE FOR SALE

రాజమండ్రి తూర్పు రైల్వేస్టేషన్ దగ్గరలో DTCP లేఅవుట్ 60 అ॥ రోడ్ 4 పోర్షన్ రేకుల షెడ్ మరియు బొమ్మూరు, రాజవోలు, హుకుంపేటలో ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. లోన్ సదుపాయం కలదు. సెల్: 93466 94582, 97019 24742.

PLOT FOR SALE

In Vizag Monthly Instalments available Layout with all amenities Adjacent to Petroleum University Indian Maritime University MII University Law University and other Upcoming Universities Near Educational Hub Sabbavaram. 7331167847.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్ సదుపాయంతో కలవు. (వెంచర్ క్లోజింగ్ ఆఫర్). ★ మొదటి 10 మంది కస్టమర్స్‌కు 4 గ్రా॥ గోల్డ్ క్వాయిన్ ఉచితం. ✆ 93901 15555, 73829 28298.

స్థలం / మేడ అమ్మకం

రాజమండ్రి, దానవాయిపేట పోస్టాఫీసు వీధిలో వెస్ట్ ఫేసింగ్ 418 చ॥గ॥ ఇంటి స్థలం మరియు దానవాయిపేట చిన్న ఆంజనేయస్వామి గుడివీధిలో వెస్ట్‌ఫేసింగ్ 335 చ॥గ॥లలో (ఇండిపెండెంట్ హౌస్) మేడ అమ్మకమునకు కలవు.

93932 33366

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 92464 60822.

ఫ్లాష్.. ఫ్లాష్ SS infra వారి నూతన వెంచర్, RJY ఎయిర్‌పోర్ట్ 2KM దూరంలో GUDA లేఅవుట్ చేయబడుచున్న మా వెంచర్‌లో ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, ఇండివిడ్యువల్ హౌసెస్ ఫ్రీ బుకింగ్ కొరకు సంప్ర: 70% లోన్ సదుపాయం. సెల్: 96427 77736, 73307 11345.

కాకినాడ, చీడిగలో అతి తక్కువ ధరకే ఇండ్లు మరియు ఇండ్ల స్థలము కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్. ✆ 83414 14646, 99129 81129.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 98668 61196.

REPAIRS

LED, LCD లు, A/C లు, ఫ్రిజ్‌లు, మైక్రో ఓవెన్లు అన్ని కంపెనీలు సీనియర్ టెక్నీషియన్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist LDE, LCD లు గ్యారంటీగా చేయబడును. సోని ఎలక్ట్రానిక్స్. 74163 46036.

TO-LET

రాజమండ్రి, తిలక్‌రోడ్, అక్షరశ్రీ స్కూల్ దగ్గరలో 1st ఫ్లోర్, S/F, 2 BHK ఇండిపెండెంట్ హౌస్ అద్దెకు కలదు. ✆ 98664 15394.

COMMERCIAL

రాజమండ్రి, తిలక్‌రోడ్ సాయిబాబా గుడి ప్రక్కన 2 B/R, W/F Flats ఆఫీసులకు/ రెసిడెన్స్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 98665 58999, 99486 89711.

రాజమండ్రి, ఆర్యాపురం గాంధీ బొమ్మ దగ్గర వ్యాపారాలకు, గొడౌన్‌కు గాని, హాస్పిటల్స్‌కు గాని అనుకూలమైన అన్ని వసతులు గల G+1 బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 93979 03331.

JOBS

Required Front Office Executive (M) for a Reputed Eye Clinic @ Rajamundry. Any Graduate with Good Communication Skills & Pleasing Personality May Contact: 8688881878.

Wanted Fresh Graduates Male Below 25. Fluent in English for Post of Medical Rep. Salary + Allowances: 18,000/-. Venue On: 12-08-17, 10 A.M to 1.P.M. at Hotel Vishnu Residency, Opp: Ratna Palace, Mainroad, Rajahmundry. Contact: 92466 71435

Wanted DRA Certified & Non-DRA Collection Executives for Bank Loans recovery for Kakinada Location ✆ 9581737718, 8464014444.

URGENTLY NEED Maths, Phy, Bio Teachers in World School in M.P. State. Sal: 25,000 + Free House, Others. Cont: 94901 69190.

WANTED LAB TECHNICIANS DMLT, B.Sc MLT for GIDE Hospital Kakinada. Salary According to Experience. Cell: 99086 11506.

WANTED CHAIR Side Assistant and BDS Personal for a Dental Clinic Prior Experience will be Helpful. Salary Negotiable. ✆ 90007 90000.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు: 18 to 28 సం॥, సంపాదన 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 90104 42100, 0884 - 6588865.

ప్రముఖ Ltd కం॥ల్లో సూపర్‌వైజర్స్, హెల్పర్స్, జిల్లా ఇన్‌చార్జులు, IIT ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు, OTతో ఆపైన రూం+ భో ఫ్రీ. Q: 5th- ఆపైన. ✆ 9866192534

మా రైస్‌మిల్లు నందు పనిచేయుటకు అకౌంట్ మేనేజర్ కావలెను. అర్హత: I.C.W.A., అనుభవం కలిగినవార్కి ప్రాధాన్యత. శ్రీ లక్ష్మీశ్రీనివాసా మోడరన్ రైస్‌మిల్లు, వడిశలేరు. ✆ 99633 96988, 93908 11822.

శ్రీహరి డైలీ పార్శిల్ సర్వీస్‌లో పనిచేయుటకు ట్రాన్స్‌పోర్ట్ పార్శిల్ సర్వీస్‌లో అనుభవం గల యువకులు కావలెను. # 77-9-39/1, కటారి గార్డెన్స్, తాడితోట, Rjy. ✆ 92466 66195.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

ఫీజులేదు. Hydలో క్యాటరింగ్ బాయ్స్ కావలెను. Age:18-25. జీతం: 10 వేలు నుండి 13,500/- రూం+ మీల్స్ ఫ్రీ, యునిఫాం ఫ్రీ. Ph:9182665750/ 9885283513

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ Hyderabadలో మార్కెటింగ్ చేయుటకు M/F Manager & ఏజెంట్లు కావలెను. మంచిజీతం+ కమీషన్. ఉచిత వసతి కలదు. ✆ 9652603300, 9581380134.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

రాజమండ్రి, తంటికొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMsలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥సూ॥, డ్రైవర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

రాజమండ్రి, కోటిపల్లి బస్టాండ్ వద్ద గల ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు యువతులు (ఫిమేల్) కావలెను. 18-29 సం॥ల, ఇంటర్-డిగ్రీ. సంప్ర॥ 96038 56498.

కాకినాడ పట్టణమందు ప్రఖ్యాతగాంచిన రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ మరియు టెలికాలర్స్ కావలెను. విద్యా అర్హతలతో సంబంధము లేకుండా మార్కెటింగ్‌పై ఆసక్తి ఉన్నవారు కూడా సంప్రదించగలరు. Target oriented cum Salary further details: N.Rajendra Prasad, DGM, Cell: 99632 64423.

కేంద్ర ప్రభుత్వంవారి ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్సు ట్రైనింగ్ ఇచ్చుటకు జిల్లాలోని అన్ని మండలాల నుండి ఆసక్తిగలవారు సంప్రదించండి. మంచి ఆదాయం కలదు. ✆ 99598 29898, 79978 10444.

RJY ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ (F) - 3 & మార్కెటింగ్ ఏజెంట్స్ జీతం, కమీషన్‌పై కావలెను. Qul: ఇంటర్ to డిగ్రీ. ✆ 85209 21189.

10th to డిగ్రీ (P/F) మా కంపెనీలో జాబ్ చేయుటకు 30 మంది యువకులకు అవకాశం. వేతనం కేటగిరిని బట్టి నిర్ణయించెదరు. రూమ్ ఫ్రీ, ఫీజు లేదు. ✆ 90100 76432.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & Dip (ఆల్‌బ్రాంచెస్), ITI (ఆల్‌ట్రేడ్స్), సేఫ్టీ B.Sc కెమిస్ట్రీ ప్రొడక్షన్, Lab అసిస్టెంట్స్, అడ్మిన్. 40 Yrs (Exp) జీ: 10-40 వేలు. ✆ 7993503039.

అన్నవరం, రాజమండ్రి, విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాద్ పవర్‌ప్లాంట్స్, కూల్‌డ్రింక్స్, పేపర్‌మిల్స్, స్టీల్‌ప్లాంట్స్ మొ॥ లి॥ కంపెనీలో M.Sc., B.Sc., బిటెక్, డిప్లొమో, టాలీ కావలెను. హెల్పర్స్ కావలెను. జీ: 12 to 19 వేలు. ✆ 95536 60315, Rjy.

B.Sc., M.Sc., బి.ఫాంశీ, ITI జీ: 14,500/-, బి.టెక్, జీ: 14,500/-. డిప్లొమో, సివిల్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్స్, మెకానికల్, కంప్యూటర్స్, చాక్లెట్ కంపెనీ జీ: 10 వేలు. ✆ 93936 64789.

కడియంలో BPCL పెట్రోలు బంకులో పనిచేయుటకు పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. Contact Cell: 99856 78941.

FACULTY / TEACHERS

Wanted Teachers to teach 6th to 10th Class Social & English, Qul: B.Ed. Sri Sudha Chaithanya E.M. School, Morampudi, Rjy, ✆ 97055 04802, 93916 25794.

TRAINED & EXPERIENCED Teachers for Primary English, High School Hindi, English & Social Studies. Cont: Prasad Public School, Opp. Raja Theatre, Municipal Colony, Rjy. Ph: 0883 2425567, 88858 88159.

Pre Primary Teachers (Female) only Contact Lollys Play School, Near Karanamgari Junction, Kamalveer Theater Road, Ashoknagar, Kakinada. Walk-in from 2-4 pm. ✆ 96765 61212.

WANTED TEACHERS 4th to 6th తెలుగు, 8th to 9th ఇంగ్లిష్ టీచర్స్ కావలెను. ఇంటర్వ్యూ: 12-8-17. సెయింట్ డాన్‌బాస్కో స్కూల్, రాజమండ్రి, ✆ 73969 87690, 70956 75555.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-43 పై॥
★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-43 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వివిధ విద్యార్థి సంఘాలు గురువారం పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చాయి. భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐ), ప్రగతిశీల విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ), అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్‌ఎఫ్) సంఘాల ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది. ఈ సందర్భంగా ఆయా సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు నగరంలోని పాఠశాలలను మూసివేయించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు టి.రాజా, బి.సిద్ధూ, జాన్, మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, ఆదివాసీ విద్యార్థుల చదువులకు అవరోధాలు కల్పిస్తున్నాయని ఆరోపించారు. ఈ విద్యార్థులు చదువుకునే వసతి గృహాలను మూసివేస్తున్నారని విమర్శించారు. విద్యను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు ప్రభుత్వాలు కుట్రపన్నాయని ధ్వజమెత్తారు. పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. నగర పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను కొనసాగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.



కాకినాడలో ధర్నా చేస్తున్న విద్యార్థులు

నేడు తెదేపా కార్యాలయంలోకి గృహప్రవేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం కోసం కాకినాడలో నూతనంగా నిర్మించిన భవనంలోకి శుక్రవారం గృహ ప్రవేశం జరగనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. కాకినాడ అంబేడ్కర్ భవన్‌కు సమీపాన కచ్చేరిపేటలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. గతేడాది మేలో భవన నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ఈ పనులకు అప్పట్లో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప భూమి పూజ చేశారు. రూ. 2 కోట్ల వ్యయంతో అధునాతన వసతులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికి 99 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రస్తుతం సీలింగ్, ఫ్లోరింగ్, తలుపులు ఏర్పాటు వంటి పనులు జరుగుతున్నాయి. శ్రావణ మాసం కావటంతో పాలు పొంగించి గృహ ప్రవేశం జరపాలని జిల్లా నాయకులు నిర్ణయించారు. శుక్రవారం రాత్రి 8.38 గంటలకు జిల్లా పార్టీ అధ్యక్షుడు నామన రాంబాబు దంపతులు భవనంలో పాలు పొంగించి గృహప్రవేశం చేస్తారు.

13న టెన్నికాయిట్ జిల్లా జట్టు ఎంపికలు

భానుగుడి సెంటర్(కాకినాడ): టెన్నికాయిట్ జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13న కాకినాడ సర్పవరంలోని బీసీ గురుకుల పాఠశాలలో సబ్ జూనియర్స్ బాల, బాలికల టెన్నికాయిట్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సంఘ నిర్వాహకులు వి.శివరాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 14 సంవత్సరాలలోపు బాల, బాలికలు ఈ ఎంపికలకు అర్హులన్నారు. ఎంపికైన జిల్లా జట్టు ఈనెల 19 నుంచి 21 వరకు అనంతపురం కదిరి బ్లూమూన్ ఇంటర్నేషనల్ స్కూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ వయస్సు, ధ్రువీకరణ పత్రాలతో టెన్నికాయిట్ సంఘ జిల్లా కార్యదర్శి పాలాడ కామరాజును సంప్రదించాలన్నారు.

తలనీలాల విక్రయం ద్వారా రూ. 27.45 లక్షల ఆదాయం

అన్నవరం, న్యూస్‌టుడే: దేవస్థానంలో ప్రస్తుతానికి నిల్వ ఉన్న తలనీలాలను విక్రయించడం ద్వారా రూ. 27.45లక్షల ఆదాయం సమకూరింది. తలనీలాలు విక్రయించాలని కమిషనర్ అనుమతివ్వడంతో ఈ-వేలం ద్వారా హెచ్చు పాట ద్వారా కొనుగోలుకు ముందుకు వచ్చిన గుత్తేదారుకు గురువారం అధికారుల ప్రత్యేక బృందం సమక్షంలో లెక్కించి అప్పగించారు. ఇదిలా ఉండగా గతంలో రూ.1.28 కోట్లకు వేలంపాట ద్వారా హక్కు దక్కించుకున్న గుత్తేదారు సొమ్ము చెల్లించకపోవడంతో ఆ హక్కును రద్దు చేసి తలనీలాలు దేవస్థానం ఆధ్వర్యంలో భద్రపర్చారు.

14న దర్శకుడు విశ్వనాథ్‌కు సన్మానం

జగన్నాథపురం(కాకినాడ): కాకినాడ సూర్యకళా మందిరంలో ఈ నెల 14న దాదాసాహెబ్ ఫాల్కే పురస్కార గ్రహీత, సినీ దర్శకుడు కె.విశ్వనాథ్‌ను సత్కరించనున్నారు. సరస్వతీ సమన్వయ సమితి ఆధ్వర్యంలో సన్మాన పత్ర సమర్పణ కార్యక్రమాన్ని ఆ రోజు నిర్వహించనున్నట్లు దంటు సూర్యారావు తెలిపారు. సూర్యకళా మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. సమావేశంలో కేవీఎస్ ఆంజనేయమూర్తి, ఎ.సీతాపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,500
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	350	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	77-00
రిటైల్ లైవ్	91-00
డ్రెస్డ్	127-00
స్కిన్‌లెస్	150-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	610	42 కౌంట్ -	340	63-70 కౌంట్ -	260
25 కౌంట్ -	510	43-45 కౌంట్ -	320	73-80 కౌంట్ -	240
30 కౌంట్ -	430	46-47 కౌంట్ -	310	83-90 కౌంట్ -	220
32 కౌంట్ -	410	50 కౌంట్ -	300	93-100 కౌంట్ -	210
40 కౌంట్ -	360	51-60 కౌంట్ -	270		

రత్నగిరి దర్శిని



◗ శ్రావణ శుక్రవార పర్వదినం సందర్భంగా నేడు అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి వాయివ్య, నైరుతి మండపాల్లో వ్రతాల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుండగా, పెద్దసంఖ్యలో మహిళలు హాజరవుతారని అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

◗ దేవస్థానంలో నేడు రద్దీ ఉండే అవకాశం ఉంది. శనివారం రాత్రి భారీగా వివాహాలుండటంతో వసతి గదులకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. శనివారానికి హరిహరసదన్‌లో 35 వివాహ హాళ్లు, విష్ణుసదన్‌లో సుమారు 100కు పైగా వసతి గదులు ముందస్తు రిజర్వేషన్ అయ్యాయి. దాంతో వసతిగదులను సర్దుబాటు చేయడం అధికారులకు ఇబ్బందిగా మారింది. ప్రణాళిక ప్రకారం గదులు కేటాయిస్తూ చర్యలు తీసుకుంటున్నారు.

◗ ఈనెల 13న ధర్మకర్తల మండలి సమావేశం జరగనుంది. సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తారు.

◗ గురువారం దేవస్థానంలో 1,666 వ్రతాలు జరగ్గా, వ్రతాలు, కొండపై ప్రసాద విక్రయాల ద్వారా రూ. 10.85లక్షల ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

◗ నిత్యాన్నదానానికి పలువురు భక్తులు రూ. 37 వేల విరాళాలు అందించారు.

-న్యూస్‌టుడే, అన్నవరం

నవోదయలో టేబుల్ టెన్నిస్ పోటీలు ప్రారంభం

మెట్టకూరు(యానాం), న్యూస్‌టుడే: నవోదయ విద్యాలయాల్లో చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, వివిధ రంగాల్లో యానాంకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెడుతున్నారని ప్రాంతీయ పరిపాలనాధికారి, నవోదయా ఛైర్మన్ దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. మెట్టకూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 28వ దక్షిణ భారత టేబుల్ టెన్నిస్ పోటీలను గురువారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల విద్యావిధానంలో బోధన వల్ల విద్యార్థులంతా చదువుతోపాటు ఆటలు, ఇతర రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం అలవడుతుందన్నారు. క్రమశిక్షణ వీడకుండా ఉత్తమ పౌరులుగా ఎదగడానికి విద్యార్థులు ప్రయత్నించాలన్నారు. తాను యానాం డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్నప్పుడు మెట్టకూరులో నవోదయ విద్యాలయం కోసం స్థల సేకరణ చేయడం వ్యక్తిగతంగా తనకు ఎంతో తృప్తినిచ్చిందన్నారు. ఈ విద్యాసంస్థ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ పోటీలకు 174 మంది క్రీడాకారులు హాజరయ్యారు. టేబుల్ టెన్నిస్ పోటీల్లో కరీంనగర్ క్రీడాకారులు అన్ని విభాగాలలో ఫైనల్స్‌కు చేరుకున్నారన్నారు. అండర్-14, 17, 19 విభాగాలు మూడింటిలోనూ వారు తమ ఆధిపత్యాన్ని చూపారన్నారు. అండర్-14 బాలికలు విభాగంలో కరీంనగర్-మాహే(కేరళ), బాలుర విభాగంలో కరీంనగర్-షిమోగా(కర్ణాటక), అండర్-17 లో కరీంనగర్-మాండ్యా(కర్ణాటక), కరీంనగర్-షిమోగా, అండర్-19 విభాగంలో కరీంనగర్-పాలక్కాడ్(కేరళ), కరీంనగర్-షిమోగా(కర్ణాటక) జట్లు ఫైనల్స్‌కు వచ్చాయన్నారు. పోటీలను టీటీ జిల్లా అసోసియేషన్, యానాం విద్యాశాఖ వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తున్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి



కర్ణాటక, కేరళ క్రీడాకారిణుల మధ్య జరుగుతున్న పోటీ

ఓఎన్జీసీ ఆధ్వర్యంలో
సామాజిక కార్యక్రమాలు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: ఓఎన్జీసీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కృష్ణా గోదావరి బేసిన్, జీఎం హెడ్ ఫార్వర్డ్‌బేస్ విజయకుమారన్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ బేస్ కాంప్లెక్స్‌లో సంస్థ గ్రూప్ జనరల్, బేసిన్ మేనేజర్ వి.శ్యామ్‌మోహన్ నేతృత్వంలో సామాజికాభివృద్ధి కార్యక్రమం నిర్వహించినట్లు సంస్థ పౌరసంబంధ విభాగం వారు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయకుమారన్ మాట్లాడుతూ సంస్థ నిర్వహణపరమైన సవాళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొంటున్నామన్నారు. సంస్థ కార్యకలాపాలు సాగిస్తున్న ప్రాంతాలను సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా తమ సంస్థ పలు కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టిందన్నారు. అనంతరం తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని సుమారు 40 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్వోప్లాంట్ల స్థాపనకు రూ. 70 లక్షల విలువైన చెక్కులను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ డీజీఎమ్ బి.రత్నం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సత్కర్మలతో ప్రశాంత జీవనం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: కలియుగంలో భగవన్నామ స్మరణకు మించినది ఏదీ లేదని రాజమహేంద్రవరం ఇస్కాన్ అధ్యక్షుడు సత్యగోపీనాథ్‌దాస్ తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను స్థానిక గౌతమఘాట్‌లోని మందిరంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం నుంచి మందిరంలో విశేష పూజలు చేశారు. శృంగార హారతితో మొదలైన కార్యక్రమంలో సత్యగోపీనాథ్‌దాస్ శ్రీమద్భాగవత ప్రవచనం చేశారు. స్వార్థం విడిచి తోటివారికి సహాయపడడంలో ఉండే సంతృప్తిని స్వయంగా అనుభవిస్తేనే తెలుస్తుందన్నారు. మనిషి తాను చేసే సత్కర్మలపైనే ప్రశాంతత ఆధారపడి ఉంటుందన్నారు. భగవంతునికి దగ్గరగా ఉండడమే భక్తి అని, హరినామ స్మరణతో ముక్తిని పొందవచ్చన్నారు. పండుగలు, పర్వదినాల్లో అయినా భగవంతుని స్మరిస్తారనే భావనతోనే ప్రత్యేక పర్వదినాలను ఏర్పాటు చేశారని, మనిషిలో రాక్షసత్వం, స్వార్థం విడనాడిననాడే జీవన సాఫల్యం కలుగుతుందన్నారు. అనంతరం అఖండ హరినామ సంకీర్తన జరిగింది. సాయంత్రం విశ్వశాంతి యజ్ఞం, స్వామివారి ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించిన తర్వాత ప్రత్యేకంగా అలంకరించిన సూర్యప్రభ వాహనంలో రాధాగోపీనాథులకు వాహనసేవ నిర్వహించారు. ఇస్కాన్ భక్తులు, స్వామీజీలు హరేకృష్ణ, హరినామ సంకీర్తనలు ఆలపించారు. అనంతరం మందిరంలో గౌరహారతి, రాధాగోపీనాథులకు ఊంజలసేవ చేశారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమోహన్ గాత్రకచేరీ నిర్వహించారు.



ఆధ్యాత్మిక ప్రవచనం చేస్తున్న సత్యగోపీనాథ్‌దాస్

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి: కలెక్టర్

కామనగరువు(అమలాపురం గ్రామీణం), న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయమిశ్రా ఆదేశించారు. అమలాపురం మండలం కామనగరువులోని కిమ్స్ వైద్యకళాశాలలో ఎన్టీఆర్, పీఎంఏవైజీ గృహ నిర్మాణాలపై డివిజన్‌స్థాయి సమావేశాన్ని గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా మన జిల్లాకే గృహాలు మంజూరుకాగా వాటిలో అమలాపురం డివిజన్‌కు అత్యధికంగా మంజూరు చేసినట్టు తెలిపారు. మంజూరైన గృహాలన్నింటినీ ప్రారంభించేలా క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాకు 14,189 గృహాలు మంజూరు చేయగా అమలాపురం డివిజన్‌కు 10,314 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని వీటిలో 2,869 గృహాలు ప్రారంభించామని తెలిపారు. ఇంకా 7,445 గృహాల నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉందన్నారు. డివిజన్‌లో ఇంతవరకూ 27.82 శాతం మాత్రమే గృహనిర్మాణ పనులను ప్రారంభించారని ఆగస్టు మాసాంతానికి 60 శాతం వరకూ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం ఒక్కరోజు జిల్లా వ్యాప్తంగా 1091 గృహాలు ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకుని 913 పూర్తి చేశామని చెప్పారు. జిల్లాకు కేటాయించిన గృహాల్లో ఇప్పటి వరకూ 4920 గృహ నిర్మాణాలను మొదలు పెట్టినట్టు తెలిపారు. 2017-10, 2018-19 సంవత్సరాల్లో 24వేల గృహాలు మంజూరైనట్టు తెలిపారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ జి.వి.ఎస్.ప్రసాద్, ఈఈ సుధాకర్‌పట్నాయక్, అమలాపురం ఆర్డీవో జి.గణేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.శ్రీరామచంద్రమూర్తి, ఎన్.సీతామహలక్ష్మి, డేవిడ్‌రాజు, డి.ఎస్.సునీత, సుగుణాకుమారి, డివిజన్‌లోని ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయమిశ్రా

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ది రాజమహేంద్రవరం బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. స్థానిక టీనగర్ కార్పొరేషన్ బ్యాంకు రాజమహేంద్రవరం శాఖ ఎదుట వివిధ బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు గురువారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు ఎగవేస్తున్న బకాలయిను వసూలు చేయించాలని, వేతన సవరణ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్.లక్ష్మీపతిరావు, జీవీ ప్రసాద్, వి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలనచిత్రాలు **తిరుమల** - నేనే రాజు నేనే మంత్రి, **వీర్‌కమల్**- లై, **ఆనంద్**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 2**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 3**- ఫిదా, **శ్రీప్రియ**- జయ జానకి నాయక, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- జయ జానకి నాయక, **లక్ష్మి** - లై, **మయూరి** - లై, **సత్యగౌరి** - నిన్నుకోరి.

కాకినాడ నగరం



ఎన్నికల మోత మోగింది

సందడే... సందడి

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి నామపత్రాల దాఖలుకు గురువారం ఆఖరిరోజు కావడంతో స్వీకరణ కేంద్రాలు కిటకిటలాడాయి. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు అట్టహాసంగా నామపత్రాల స్వీకరణకు రావడంతో ఈ కేంద్రాల వద్ద కోలాహలం నెలకొంది. అభ్యర్థితోపాటు వచ్చిన అభిమానులతో ఈ ప్రాంతాలు సందడిగా మారాయి.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

గాంధీనగర్ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 40, 41 డివిజన్లకు, స్థానిక రిజర్వులైన్ పాఠశాలలో 46, 47 డివిజన్లకు సంబంధించిన నామపత్రాలు దాఖలుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ తెదేపా, వైకాపా పార్టీలకు చెందిన అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేశారు. నగరసన్ననగర్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో 43,44,45 డివిజన్లకు చెందిన అభ్యర్థులు నామపత్రాలు దాఖలుకు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలుకు 30 నిమిషాలు పైగా సమయం పట్టడంతో కేంద్రంలోకి వచ్చిన అభ్యర్థులు నిరీక్షించాల్సి వచ్చింది. అభ్యర్థితో పాటు ప్రతిపాదించే వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. నామినేషన్ల దాఖలుకు ఆఖరి రోజు కావడంతో ఆయా పార్టీ అభ్యర్థుల జాబితాలు కోసం నిరీక్షించిన వారు ఒక్కసారిగా నామపత్రాలు స్వీకరణకు తరలి వచ్చారు. దీంతో ఈ ప్రాంతాల్లో కోలాహలంగా మారాయి. ఈకేంద్రాల్లో తెదేపా, వైకాపా, భాజపా పార్టీల నుంచి ఎక్కువ మంది నామపత్రాలు దాఖలు చేశారు. ఒకే పార్టీ నుంచి ముగ్గురు, నలుగురు నామపత్రాలు దాఖలు చేయడం విశేషం. ఎవరికి టిక్కెట్ వరిస్తుందో తెలియని పరిస్థితిని ఆయా రాజకీయ పార్టీలు కల్పించడంతో ఈ ఉత్కంఠ నెలకొంది. ఈనెల 16 వరకూ నామపత్రాల పరిశీలనకు గడువు ఉంది. ఈలోగా పార్టీ బీ-ఫారాలు పొందవచ్చునని కొందరు అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. కొందరైతే పార్టీ బీ-ఫారాలు రాకపోయినా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఒకే అభ్యర్థులు రెండు, మూడు సెట్ల నామపత్రాలు కూడా దాఖలు చేశారు.

బాలాజీ చెరువు: కాకినాడ పర్లోవపేట ఏఎంజీ పాఠశాలలో 10, 11, 12 వార్డులకు గురువారం 39 నామపత్రాలు దాఖలయ్యాలని రిటర్నింగ్ అధికారి సుగుణ తెలిపారు. అధిక సంఖ్యలో అభ్యర్థులు నిర్ణయించిన ముహూర్తానికే నామపత్రాలు దాఖలు చేసేందుకు ఆసక్తి చూపారు. డప్పు దరువులతో బొట్లు పెట్టి ఊరేగింపుగా నామపత్రాల దాఖలుకు బయల్దేరిన వారికి మహిళా కార్యకర్తలు హారతి ఇస్తూ సాగనంపారు. నిర్ణయించిన ముహూర్తానికి నామపత్రాలపై సంతకం చేయాలని అభ్యర్థుళకు వారి సిద్ధాంతుల సూచనలున్నా, అందుకు తగిన అనుకూలత కేంద్రాల వద్ద లేకుండా పోయింది. అనుకున్న సమయానికి అటూ ఇటుగా పత్రాలపై సంతకాలు చేసిన అభ్యర్థులు నిట్టూర్చారు. మరో మార్గంలేక నామపత్రాలు దాఖలు ఏ సమయానికి చేసినా కేంద్రానికి మాత్రం ముహూర్తానికే చేరుకున్నాలేం అంటూ వారిని వారు సంతృప్తి పర్చుకున్నారు.

మందేశారు... చిందేశారు...

నామపత్రాల దాఖలు కేంద్రాల వద్ద మందుబాబుల హడావుడి అంతా ఇంతా కాదు. మద్యం మత్తులో జోగుతూ చేసిన వింత చేష్టలు చూపరులకు నవ్వు తెప్పించాయి. కాకినాడ గొడారిగుంట మదర్ థెరెస్సా నగర పాలక ఉన్నత పాఠశాల నామపత్రాల కేంద్రం వద్ద మద్యం మత్తులో ఓ వ్యక్తి హల్ చల్ చేశాడు. మందు పోసినోళ్లకే ఓటేస్తాం అంటూ నినాదాలు చేస్తూ నవ్వులు పూయించాడు. కేంద్రంలోకి దూసుకొచ్చేందుకు అతడు చేసిన ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

మహిళలు... మహరాణులు

ఏఎంజీ పాఠశాలతో పాటు మదర్ థెరెస్సా పాఠశాల కేంద్రాల వద్ద మహిళలదే హడావుడి. తమ నేతల నామపత్రాల దాఖలుకు అధిక సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఓ వైపు ఎండ, మరో వైపు దాహానికి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. నీడనిచ్చే ఏ చోటైనా వదిలిపెట్టక తలదాచుకున్నారు. తమ నేతలు లోనికి వెళ్లి నామపత్రం సమర్పించి తిరిగి వచ్చేవరకు గేట్ల వద్దే ఎదురుచూశారు.

గాంధీనగర్: 9వ డివిజన్ అభ్యర్థిగా భారతీయజనతాపార్టీ జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య నామపత్రాలు దాఖలు చేశారు. ఈసందర్భంగా ఆయన భాజపా జిల్లా పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి రామకృష్ణా పాఠశాలలో రిటర్నింగ్ అధికారికి పత్రాలు అందజేశారు.

జగన్నాథపురం: అభ్యర్థుల ఎంపికలు ఇంకా పూర్తి స్థాయిలో తేలకపోవడంతో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు ఒకే డివిజన్‌కు ముగ్గురు నుంచి నలుగురు వరకూ నామినేషన్లు దాఖలు చేశారు. జగన్నాథపురంలోనే నాలుగు నామినేషన్ డివిజన్ల వద్ద సుమారుగా 40 నుండి 50 వరకూ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. గౌరీశంకర్‌పేట వద్ద తెదేపా, వైకాపా మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి కార్యకర్తలను దూరంగా తీసుకెళ్లారు.

భానుగుడిసెంటర్: 46, 47డివిజన్‌కు సంబంధించి భానుగుడి పోలీసు రిజర్వులైన్ క్వార్టర్స్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో 11మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 47 డివిజన్‌కు 8మంది, 46వ డివిజన్‌కు ముగ్గురు నామినేషన్ పత్రాలు అధికారికి అందజేశారు.

కాకినాడ గ్రామీణం: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ గురువారం ముగిసింది. కాకినాడ గ్రామీణ నియోజకవర్గం పరిధిలోకి వచ్చే 1, 2, 3, 49, 50వ డివిజన్లలో చివరి రోజు నామినేషన్లు వేయడానికి తెదేపా, కాంగ్రెస్, వైకాపా, భాజపా అభ్యర్థులు పెద్ద సంఖ్యలో అనుచరులతో ఊరేగింపుగా తరలివచ్చి నామినేషన్లు అందించారు. గురువారం 5 డివిజన్లలో మొత్తం 72 నామినేషన్లు నమోదయ్యాయి.

నామపత్రాల దాఖలు కేంద్రాల పరిశీలన

కాకినాడ నగరం: నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా నామపత్రాల దాఖలకు ఏర్పాటు చేసిన కేంద్రాలను గురువారం కాకినాడ డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు పరిశీలించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై. శ్రీనివాసరావుతో కలిసి ఆయన ఆయా కేంద్రాలను పరిశీలించారు. కేంద్రాలలో ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, ఇతర అంశాలను డీఎస్పీ పరిశీలించారు. నామపత్రాలు స్వీకరించే కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్ల వసతుల తీరును అదనపు కమిషనర్ శ్రీనివాసరావు పరిశీలించారు. నగరంలో గల 17 కేంద్రాలలో ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఏర్పాట్లపై సిబ్బందిని ఆరా తీశారు.



నామపత్రాల దాఖలు కేంద్రాన్ని పరిశీలించేందుకు వస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు



నామపత్రం దాఖలు చేస్తున్న చాట్ల వరలక్ష్మి(వైకాపా)



20వార్డులో సీపీఎం అభ్యర్థిగా నామపత్రాలు దాఖలు చేస్తున్న జీఎస్ఆర్ కృష్ణ



నామపత్రం వేయడానికి వస్తున్న పట్టాభి రామయ్య(తెదేపా), 29వ డివిజన్



చెట్టు... నీడ పట్టు: జగన్నాథపురం పరదేశీపేట ఉన్నత పాఠశాల వద్ద అభ్యర్థితో వచ్చిన కార్యకర్తల నిరీక్షణ



ఖైదీలు కాదు సుమా: నామపత్రాలు వేయడానికి వెళ్లిన తమ నేత రాక కోసం బయట ఎదురుచూస్తున్న కార్యకర్తలు



దయచేసి వినండి: సీబీఎం పాఠశాల వద్ద నిబంధనలు చెబుతున్న పోలీసులు

26వ డివిజన్‌లో నామపత్రాలు దాఖలు చేస్తున్న అభ్యర్థులు



నామపత్రం ఇస్తున్న డోకుబుర్ర భద్రం(తెదేపా), ఉదయ్‌కుమార్(వైకాపా), 24వ డివిజన్



నామపత్రాల దాఖలుకు వస్తున్న గుజ్జు దుర్గ(తెదేపా), 33వ డివిజన్



పొన్నకాయల సూరమ్మ(శివసేన), 38వ డివిజన్



కాకినాడ నగరం



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్మార్ట్‌సిటీకి విజన్ డ్యాకుమెంట్ రూపకల్పన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ స్మార్ట్‌సిటీ విజన్ డాక్యుమెంట్ 2022 రూపకల్పనకు అభిప్రాయ సేకరణ చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. కలెక్టరేట్‌లో కాకినాడ కార్పొరేషన్ స్మార్ట్‌సిటీ డైరెక్టర్లతో గురువారం ఆయన సమావేశం నిర్వహించారు. డాక్యుమెంట్ రూపకల్పనకు మేధావులు, నిపుణుల అభిప్రాయాలు సేకరించాలని సూచించారు. ఎన్‌ఆర్‌ఐలు, ఛార్టెడ్ అకౌంటెంట్లు, వివిధ వర్గాల ప్రజల అభిప్రాయాలను సేకరించాలన్నారు. ముందుగా సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇక్కడ వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. స్మార్ట్‌సిటీలో నెలకొల్పటానికి నిర్దేశించిన ప్రాజెక్టులపై ప్రజలకు సవివరంగా తెలియజేయాలన్నారు. విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ప్రతినిధుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కాకినాడలో ఫైబర్ గ్రిడ్, ఇంటింటి వంటగ్యాస్, ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు, వివిధ సంస్థల ఏర్పాటు వంటి వాటిపై పూర్తిస్థాయిలో కసరత్తు చేయాలన్నారు. డాక్యుమెంట్ అమలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక కూడా తయారు చేయాలని ఆదేశించారు. ఇంకా అనేక అంశాలపై సమీక్షించారు. త్వరగా నగరాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దటానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమిషనర్ అలీంబాషా, కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి రవీంద్ర రెడ్డి, మున్సిపల్ ఆర్డీ సకలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: గాంధీనగర్ మల్లయ్య అగ్రహారం చెర్వోలు ఉమాదేవి మరణించగా ఆమె నేత్రాలను సోదరుడు గణేష్ బాదం బాలకృష్ణ ఐ బ్యాంకుకు దానం చేసినట్లు ఐ బ్యాంకు ఛైర్మన్ శంకురాత్రి చంద్రశేఖర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో ఒక ధర రూ.లలో)

టమోటా-40, వంకాయలు-30, బెండకాయలు-30, బీరకాయలు-26, దొండకాయలు-24, కాకర కాయలు-26, పచ్చిమిరప-38, 52, క్యాబేజీ-26, క్యారెట్-30, బీట్ రూట్-28, చిక్కుడు-50, 90, గోరుచిక్కుడు-28, దోసకాయ-24, అనపకాయ-10, 12, ఉల్లి-27, 25, బంగాళాదుంపలు-11, 15, అల్లం-65.

విద్యాసంస్థల బంద్ జయప్రదం



ఎస్ఎఫ్ఐ బంద్ కారణంగా పాఠశాల నుంచి ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా విద్యార్థి సంఘాల బంద్‌కు సహకరించినట్లు విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. నగరంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, రాస్తారోకోలను చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య కోసం నిధులు ఖర్చు చేయడానికి ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థలకు ధారాదత్తం చేస్తున్నారన్నారు. రేషనలైజేషన్ పేరుతో విద్యార్థులు లేని వంకతో పాఠశాలలను మూసివేయడం దారుణమన్నారు. ప్రభుత్వ యూనివర్శిటీలకు నిధులు కేటాయించకుండా ప్రయివేటు యూనివర్శిటీలకు భూమి, నీరు, కరెంట్ ఉచితంగా ఇవ్వడం దారుణమన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూకే వద్ద తరగతులను బహిష్కరించిన విద్యార్థులు, యూనివర్శిటీలో కనీస సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి దుర్గాప్రసాద్, మనోజ్, సూర్య, ధర్మారావు, దేవత, శ్రీను, మణికంఠ, ఇతర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బృందావనానికి పంచామృతాభిషేకం

భానుగుడిసెంటర్: కాకినాడ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు గురువారం జరిగాయి. కమిటీ అధ్యక్షుడు రాచూరి రాఘవేంద్రస్వామి ఆధ్వర్యంలో పురోహితులు యాతగిరి మధ్వేష్‌చే రాఘవేంద్రస్వామి మృత్తికా బృందావనానికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ ఘనంగా నిర్వహించగా, స్వామి వారికి నూతన పట్టువస్త్రాలను జాగీర్దార్ ప్రేమ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్రస్వామి మాట్లాడుతూ మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా మధ్వయతీశ్వరుల మృత్తికా బృందావనాలకు ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సిద్ధాంతవ్యాసాలకు ఆమోదముద్ర

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: పరిశీలకుల బృందం సిఫార్సుమేరకు పి.హరిత, జె.హరికిరణ్, సీహెచ్.రాజేంద్రబాబు సిద్ధాంతవ్యాసాలు జేఎన్టీయూ అధికారుల ఆమోదముద్ర పొందాయని వర్సిటీ పీఆర్వో సీహెచ్.సాయిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరు ఆయా విభాగాల్లో చేసిన పరిశోధనలకు గాను పీహెచ్‌డీ లభించిందని ఆయన తెలిపారు.

13న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ది గోదావరి కళా కౌముది ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాల సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు బాజిబోయిన వెంకటేష్‌నాయుడు తెలియజేశారు. ఈ పోటీలను 13వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి గాంధీభవన్‌లో నిర్వహించనున్నట్లు తెలియజేశారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం, పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు.

ఎమ్మార్పీఎస్ కలెక్టరేట్ ముట్టడి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) కార్యకర్తలు కలెక్టరేట్ ముట్టడించారు. తెదేపా, భాజపా ప్రభుత్వాలు మాదిగలు, ఉప కులాలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముందు నిరసన తెలిపిన కార్యకర్తలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆకుమర్తి చిన్నమాదిగ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పారని, మూడేళ్లు గడిచినా చర్యలు చేపట్టలేదన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటి వరకూ చొరవ చూపలేదన్నారు. ఇప్పటికైనా తెదేపా, భాజపా ప్రభుత్వాలు వర్గీకరణకు చొరవ చూపకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పంపిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు అందజేశారు.



కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ కార్యకర్తల ఆందోళన

దళిత క్రైస్తవుల మౌన ప్రదర్శన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల హోదా కల్పించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ వద్ద మౌన ప్రదర్శన నిర్వహించారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్(ఏఐసీఎఫ్) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐసీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్టిన్ గుల్లా మాట్లాడుతూ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని, అమలు చేయాలని కోరారు. 2016, నవంబరు 19న రాజమహేంద్రవరంలో జరిగిన బహిరంగ సభలో కూడా సీఎం వాగ్దానం చేశారని, ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దళిత క్రైస్తవులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చాలాచోట్ల ఎస్సీలకు బలవంతంగా బీసీ-సీ సర్టిఫికెట్లు ఇస్తున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులపై చర్యలు చేపట్టాలని కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించటానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు మా విషయంలో న్యాయం చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ కార్తికేయ మిశ్రాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమానికి ఏఐసీఎఫ్ నాయకులు వీరా జేసుదాసు, స్వప్న, టి.జ్యాగ్రేస్ పాల్, పలివెల జాన్, ఎంఎస్ గిదోన్ తదితరులు నాయకత్వం వహించారు.



నిరసన తెలుపుతున్న దళిత క్రైస్తవులు

చింతూరు, న్యూస్‌టుడే: మన్యంలో వేసవిలో గిరిజనులు సేకరించిన తునికాకుపై ప్రభుత్వానికి వచ్చే లాభాల్లో ప్రతి ఏటా కార్మికులకు చెల్లించే బోనస్‌ను ఇక్కడ పనిచేసిన అటవీశాఖ రేంజర్ స్వాహా చేశారు. ఇటీవల జరిగిన బదిలీల్లో ఆయన ఇక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో 2010-11లో భద్రాచలం సౌత్ డివిజన్‌లో ఉన్నప్పుడు చింతూరు రేంజి పరిధిలోని తునికాకు సంబంధించి కార్మికులకు వచ్చిన బోనస్‌లో దాదాపు రూ. 15.50 లక్షలు ఇక్కడ పనిచేసిన రేంజర్ స్వాహా చేసినట్లు బయటపడింది. ఆయన బదిలీ అయిన తరువాత తునికాకు బోనస్ చెల్లింపుల లెక్కల్లో తేడా రావడంతో సంబంధిత అధికారులు ఈ విషయంపై ఆరా తీశారు.

తునికాకు బోనస్‌లో అవినీతి

కార్మికులకు అందాల్సిన బోనస్ రేంజర్ స్వాహా

ఏటా తునికాకు సేకరణ ఏప్రిల్ నెలలో ప్రారంభమవుతుంది. మన్యంలో ఆదివాసులు ఎండలో అడవులకు వెళ్లి తునికాకు సేకరిస్తుంటారు. అయితే ప్రభుత్వం దీని ద్వారా పొందిన ఆదాయంలో కొంత భాగాన్ని తునికాకు కార్మికులకు బోనస్ రూపంలో చెల్లించే ప్రక్రియ చేపట్టింది. ఈ నేపథ్యంలోనే చింతూరు రేంజ్ పరిధిలో జరిగిన తునికాకు సేకరణకు 2010-11లో బోనస్‌ను కార్మికులకు అందించేందుకు ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ నుంచి నిధులను రేంజ్ కార్యాలయం ఖాతాలో జమ చేసింది. తునికాకు కార్మికులకు ఈ నగదును చెక్కుల రూపంలో అందజేస్తారు. తునికాకు సేకరణ సమయంలో కార్మికుడికి గుర్తింపు కార్డు ఇచ్చే ప్రక్రియలో పేర్లు తప్పుగా ఉన్న కార్మికులు బోనస్ రూపంలో ఇచ్చే చెక్కును మార్చుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో రూ.లక్షలు అధికారి ఖాతాలోనే ఉండిపోయాయి. దీన్ని ఆదునుగా భావించిన సంబంధిత రేంజర్ కార్యాలయంలో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల పేర్లపై చెక్కులు రాసి నగదు డ్రా చేసినట్లు తెలుస్తోంది.

2010-11 తరువాత రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కార్మికులకు చెల్లించే బోనస్‌పై మీనమేషాలు లెక్కవేస్తుంటే.. అప్పుడు వచ్చిన బోనస్‌ను ఈయన స్వాహా చేసి కూర్చున్నారు. ప్రభుత్వం గత అయిదేళ్లుగా బోనస్ నిధులు విడుదల చేయలేదు. కానీ తునికాకు సేకరణ చేసిన కార్మికులు మాత్రం బోనస్ డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారు.

తిరిగి చెల్లించారు: రేంజర్ నిబంధలకు విరుద్ధంగా బ్యాంక్ ఖాతా నుంచి డ్రా చేసిన మొత్తాన్ని ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ తీశారు. ఆయనపై ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించాం. శాఖా పరమైన చర్యలు తీసుకుంటారు.
– ప్రసాదరావు, డీఎఫ్‌వో, చింతూరు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ధనాభివృద్ధికి శ్రావణ శుక్రవారం రోజు ఏం చేయాలి? వాస్తు దోషాలను సులభంగా తొలగించుకోవడం ఎలా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: నువ్వే కావాలి (తరుణ్, రిచా).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'కాజూ మటర్ పన్నీర్', మీచేతి వంట 'బీట్‌రూట్ కుర్మా', 'గోబీ పుదీనా రైస్', జస్ట్ ఎ మినిట్ 'కొబ్బరి నువ్వుల బర్ఫీ' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: వీర (రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా! (హైదరాబాద్ - సఫిల్‌గూడ అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో...), 06-00: శ్రీ భాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్: కంప్లీట్ కామెడీ షో, 10-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం..

ఈటీవీ ప్లస్

ఉదయం
11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం
12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 గీత...సుబ్రమణ్యం రిపీట్
01:15 ఎవడి గోల వాడిదే రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పటాస్ పంచెస్

సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్ రిపీట్
09:00 పటాస్ రిపీట్
09:30 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
09:45 టాప్స్
10:00 గీత...సుబ్రమణ్యం
10:15 ఎవడి గోల వాడిదే
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 5:00 రా. 11:00)
★ ఆయుష్ (ఉ. 6:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 5:30, రా. 10:30,11:30)
★ హెల్దీ & టేస్టీ – హెల్దీ డయాబెటిక్ (ఉ. 7:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ - (ఉ. 8:30, మ. 1:00, సా. 6:00, రా. 8:30)
★ డా. ఈటీవీ – (ఉ. 9:00, 11.00, మ. 3:30, రా. 7:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 9:30)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ. 10:00)
★ ఆరోగ్యమస్తు - (ఉ. 10:30, మ. 1:30, 3:00, రా. 9:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హోమియో - (మ. 2:00, రా. 7:00)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (మ. 2:30, సా. 4:00, రా. 9:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరగారి దొంగ పెళ్ళాం (కృష్ణ, విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: అమరజీవి(ఏన్నార్,జయప్రద), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: అమ్మో ! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: చట్టం (రాంకీ, విజయశాంతి), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తపోతన (నాగయ్య), 10-00: సెకండ్ షో: అల్లుడుగారూ జిందాబాద్ (శోభన్‌బాబు).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – రాగి నువ్వుల కజ్జికాయలు & వామాకు నువ్వుల బజ్జీ, ఉ.9.30: పిండివంటలు, ప్రసాదాలు – నవరతన్ లడ్డు & గుమ్మడిపండు చలిమిడి, ఉ.10.00, రా.7:00: అతిథి – మీ ఇంటింటి నేస్తం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – హోమ్ మేడ్ సెరిలాక్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పీనట్ బట్టర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - గోధుమ ప్రసాదం & పూర్ణం బూరెలు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - నువ్వుల పప్పు చెక్కలు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – చంద్రకాంత గవ్వలు, మ.12.30, రా.8.45: "కొ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బంగాళదుంప పర్వల్ కూరగాయల వేపుడు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఫ్రైడ్ గోబీ గార్లిక్, మ.1.00: వావ్ ఏమి రుచి (జర్మన్ క్యూసైన్) – కోకోనట్ కర్రీ ఫ్రైడ్ చికెన్ & స్టిర్ ఫ్రైడ్ వెజిటబుల్స్ ఇన్ కోకోనట్ మిల్క్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) మొక్కజొన్న పొట్టాలు, మ.1.45, రా.7.30: రోడ్ సైడ్ రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – చికెన్ స్ట్రిప్స్ (ఒవెన్ స్పెషల్), మ.2.30: చోటా షెఫ్ – శెనగపప్పు పాయసం, సా.5.15: స్నాక్స్ – గుమ్మడి బిల్లలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ మహాలక్ష్మి ఆలయం, కొల్హాపూర్, మహారాష్ట్ర, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ(రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ మహంకాళి దేవాలయం, తూప్రాన్, మెదక్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 11-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - మహాలక్ష్మి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 లైవ్ అమ్మవారి అభిషేకం, **సాయంత్రం:** 00-00 లలితాసహస్రనామస్తోత్ర పారాయణం, 04-30 మహాలక్ష్మి వైభవం - ప్రవచనం - చక్రవర్తి రంగనాథ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుచూర్, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కల్యాణోత్సవం, 08-00 భక్తుల అనుభవాలు, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - పెద్దింట్లమ్మవారు - కొల్లేటికొండ, 09-30 శ్రీ దేవీ సప్తశతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలక్ష్మీ అభిషేకం (లైవ్), 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణ శుక్రవార వైభవం (లైవ్), 09-00 లక్ష్మీ కటాక్షం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 శ్రీ లలితాసహస్రం, 06-00 శ్రీపురం గోపూజ (లైవ్), **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 అభిషేకం, 08-00 సినిమా: బ్రదర్స్, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: సౌఖ్యం.

మా — ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: చంద్రముఖి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్ళామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 03-30 సినిమా: మనమంతా, **సాయంత్రం:** 05-30 ఓకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 06-30 శ్రీ కరుణామయి దేవీ వైభవం, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శ్వేతనాగు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: దిల్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: దృశ్యం.

HBO — ఉదయం: 06-00 న్యూ ఇయర్స్ ఈవ్, 08-18 లైట్స్ అవుట్, 09-42 ఫుల్ మెటల్ జాకెట్, 11-27 టీనేజ్ మూటెంట్ నింజా టర్టెల్స్, **మధ్యాహ్నం:** 01-22 స్టార్ ట్రెక్ ఇంటూ డార్క్‌నెస్, 03-46 స్టెప్ అప్, **సాయంత్రం:** 05-27 షావోలిన్ సాకర్, 07-08 విస్కీ టాంగో ఫాక్స్‌ట్రాట్, **రాత్రి:** 09-00 కుంగ్ ఫూ పాండా 2.

పచ్చిరొట్ట సాగుతో పచ్చని పంటలు

రైతులు తాము సాగు చేస్తున్న పైర్లలో విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగంతో భూములు సారం కోల్పోతున్నాయి. పంట దిగుబడులు తగ్గి రైతు ఆర్థికంగా నష్టపోతున్నాడు. ఈ తరుణంలో భూసారం పెంచాలంటే రైతులు సేంద్రియ ఎరువుల సాగుపై దృష్టి పెట్టాలి. ప్రభుత్వం కూడా ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టింది. రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు, వానపాముల ఎరువు తయారీ యూనిట్లు తదితరాలు రైతులకు అందుబాటులో ఉంచింది.

★ తక్కువ ఖర్చుతో పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకుని పచ్చని పైర్లు పెంచవచ్చు. ఖరీఫ్ సాగుకు ముందుగా పచ్చిరొట్ట పైర్ల సాగు చేపట్టి, ఆ తరువాత ముఖ్య పంటలు సాగు చేస్తే.. నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవడంతో పాటు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గి రైతుకు పెట్టుబడి ఖర్చులు ఆదా అవుతాయి. భూసారం పెరిగి తద్వారా ఆరోగ్యకరమైన పంటలు పండి, ప్రజలకు ఆరోగ్యం చేకూరుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ పచ్చిరొట్ట సాగుపై రైతుల్లో అవగాహన కల్పించే చర్యలు చేపట్టింది. పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ 12 కిలోలు, కట్టె జనుము 16 కిలోలు ఒక ఎకరాకు వేయాలని వ్యవసాయాధికార్లు సూచిస్తున్నారు. అందులో భాగంగా వ్యవసాయశాఖ పచ్చిరొట్ట విత్తనాలను రాయితీపై రైతులకు అందించింది.



కట్టె జనుము పైరు

★ వెదజల్లే విధానంలో పచ్చిరొట్ట పైర్లు సాగు చేపట్టేందుకు అవకాశం లేదు. కేవలం దమ్ము చేసి నాట్లు వేసే పొలంలో మాత్రమే పచ్చిరొట్ట సాగు చేపట్టాలి. తొలకరి వర్షాల ప్రారంభంలో పొలాన్ని దున్ని పచ్చిరొట్ట విత్తనాలు చల్లాలి. ఊడ్పులకు ముందుగా ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట మొక్కలను దమ్ముచేసి, వారం పాటు బాగా కుళ్లనిచ్చి ఆ తరువాత నాట్లు వేసుకుంటే పైర్లు ఆరోగ్యవంతంగా పెరుగుతాయి. పచ్చిరొట్ట సాగుచేసిన పొలాల్లో చీడపీడల తాకిడి తక్కువగా ఉండి, పైర్లు ఆరోగ్యవంతగా పెరిగి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని వ్యవసాయశాఖ సూచిస్తోంది.

'75 శాతం రాయితీపై జీలుగ, కట్టెజనుము విత్తనాలను రైతులకు అందించాం. చాలా మంది రైతులు ఆసక్తి కనబరిచి పచ్చిరొట్ట సాగు చేపట్టారు. పచ్చిరొట్ట పైర్లను పూత దశలో కలియదున్నితే భూసారం పెరుగుతుంది. పైర్లకు అవసరమైన సూక్ష్మపోషకాల లభ్యత పెరిగి, నాణ్యమైన దిగుబడులు రాబట్టుకోవచ్చు. సాధారణం కంటే పచ్చిరొట్ట సాగుచేసిన పైర్లలో పంట దిగుబడులు అధికంగా ఉంటాయ'ని వ్యవసాయాధికారి వి.శ్రీనివాసరావు చెప్పారు.
– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

చెరకులో లద్దె పురుగుల నివారణ



లద్దె పురుగులు ఆశించడంతో ఎండుతున్న చెరకు పంట

చెరకు సాగులో లద్దె పురుగు వల్ల పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ పురుగు నివారణకు ముందుగానే చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చని పశ్చిమగోదావరి జిల్లా టి.నరసాపురం మండల వ్యవసాయాధికారి డి.ముత్యాలరావు తెలిపారు.

చెరకు సాగులో తేమ వల్ల లద్దెపురుగు ఆశిస్తుంది. తేమ తక్కువైన సమయంలో మొక్క మొదలుకు వెళ్లి అక్కడ చెరకు వేర్లను తిని బతుకుతుంది. అక్కడే గుడ్లు పెట్టి సంతతిని పెంచటం వల్ల మొత్తం చెరకు పొలం ఎండిపోతుంది. ఈ పురుగు నివారణకు.. ముందుగా దుక్కిలో ఫోరేట్ గుళికలు 8 కిలోలు వేసి నీరు పెట్టాలి లేదా నాటిన నెలరోజుల్లోపు సాళ్ల మధ్య గుళికలు వేసి నీరు పెట్టడం వల్ల లద్దె పురుగు ఆశించదు. పైరు పెరిగాక లద్దె పురుగు బెడద ఉంటే చేలో బాగా నీరు నిల్వ ఉండేలా చేసి అందులో ఎకరాకు మూడు లీటర్ల ఇంజిన్‌లో వాడిన ఆయిల్(మడ్డి ఆయిల్)ను ఎకరాకు మూడు లీటర్లు చల్లటం వల్ల పురుగు చనిపోతుంది.
– న్యూస్‌టుడే, టి.నరసాపురం (ప.గో.జిల్లా)

లంచం అడిగారంటూ ఆందోళన

సీతానగరం: పురుషోత్తపట్నం ఎత్తిపోతల భూసేకరణకు ఇచ్చిన పరిహారం సొమ్ము రాకుండా కొంత మంది అడ్డుపడుతున్నారని వచ్చిన సొమ్ములో వాటా కోరుతున్నారంటూ చిన్న, సన్నకారు రైతులతోపాటు వ్యవసాయ కూలీలు ఆందోళనకు దిగారు. సీతానగరం మండలంలోని నాగంపల్లి పంచాయతీ పరిధిలోని చీపురుపల్లికి చెందిన వీరంతా గురువారం ఉదయం మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే చీపురపల్లిలో సర్వే నంబరు13/45లో 40 సెంట్ల వ్యవసాయ భూమి తల్లి దండ్రుల ద్వారా తనకు సంక్రమించిందని మనెల్లి చినబాబు తెలిపాడు. ఎత్తిపోతల పథకం భూసేకరణ సమయంలో ఈ భూమిని తీసుకునేందుకు తనకు 6(బీ) నోటీసు కూడా ఇచ్చారన్నారు. తన పట్టాదారు పాసు పుస్తకాలు గ్రామసభలో తీసుకుని రూ.9.60 లక్షల పరిహారం ఇచ్చేలా నిర్ణయించారన్నారు. అయితే అప్పటి నుంచి ఆ సొమ్ము రాకుండా కొంతమంది అడ్డుపడుతూ తమకు కూడా కొంత ఇస్తేనే సొమ్ము వచ్చేలా అధికారులను ఒప్పిస్తామంటున్నారనని పలువురు తహసీల్దారుకు విన్నవించారు. ఈ భూమికి సంబంధించి లేని వ్యక్తులను తెరపైకి తెచ్చి పరిహారం రాకుండా అడ్డుపడుతున్నారన్నారు. భూసేకరణ కార్యాలయానికి వెళ్తే, రెవెన్యూ యంత్రాంగం వద్దకు వెళ్లమంటున్నారని మూడు నెలల నుంచి అన్నిచోట్లకు తిరుగుతున్నా దీనిపై సమాధానం చెప్పేవారు లేరని పలువురు మండిపడ్డారు. పరిహారం సొమ్ములో దళారులకు రూపాయి కూడా ఇచ్చేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామన్నారు. సాకిర భాస్కర్, మనెల్లి వెంకట్రావు, చిలకపాటి శ్రీరామూర్తి పాల్గొన్నారు.



తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగిన కూలీలు

వారసత్వ ధ్రువీకరణ అవసరం

పురుషోత్తపట్నం ఎత్తిపోతల భూసేకరణకు తీసుకున్న 40 సెంట్ల భూమికి సంబంధించిన రెవెన్యూ ధ్రువపత్రాలు మనెల్లి చినబాబుకు ఉన్నాయని సీతానగరం తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు పేర్కొన్నారు. అయితే తల్లిదండ్రులు మృతిచెందినట్లుగా మరణ ధ్రువీకరణ పత్రాలతోపాటు, వారసత్వ ధ్రువపత్రాలు అవసరమన్నారు. ఈ పరిహారం తీసుకునేందుకు దళారులకు సొమ్ములు ఇవ్వనవసరం లేదన్నారు. అటువంటి వారిపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆకాశ మార్గాన సత్యగిరి వీక్షణ

(మొదటి పేజీ తరువాయి) పట్నాల బసంత్‌కుమార్‌లు చర్చించారు. పర్యాటక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంను ఆకాశ మార్గాన పర్యాటకులు వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా అరకు సందర్శనకు వెళ్తున్న పర్యాటకుల సంఖ్య కూడా భారీగా ఉండడంతో విశాఖపట్నం నుంచి అరకు, అక్కడి నుంచి అన్నవరం వరకు దీనిని పొడిగించాలని ప్రతిపాదించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నుంచి నిత్యం వేల సంఖ్యలో భక్తులు సత్యదేవుని దర్శనానికి అన్నవరానికి వస్తుంటారు. హైదరాబాద్, ఇతర రాష్ట్రాల నుంచి విమానంలో విశాఖ చేరుకుని అక్కడి నుంచి రోడ్డు, రైలు మార్గం ద్వారా భక్తులు అన్నవరం చేరుకుంటారు. స్వామి దర్శనానికి రోజూ సుమారు 15 వేల నుంచి 20 వేల మంది వస్తుండగా వీరిలో 20 శాతం మంది ఇలానే వస్తున్నారని అధికారులు అంచనా ఈ నేపథ్యంలో హెలీ టూరిజాన్ని అన్నవరం వరకు పొడిగించే ప్రతిపాదన చేశారు. హెలికాప్టర్‌లో ఆకాశ మార్గాన వీక్షించే అవకాశం ఉంటుందా... లేదా అన్నవరంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేసి విశాఖపట్నం నుంచి అన్నవరానికి భక్తులను తరలించే విధంగా ఏర్పాట్లు చేస్తారా..? అన్న విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. అన్నవరం దేవస్థానాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు గతంలో అనేక ప్రణాళికలు, ప్రతిపాదలు చేసినా కార్యరూపం దాల్చలేదు. రత్నగిరి, సత్యగిరి కొండలను అనుసంధానం చేస్తూ పంపా రిజర్వాయర్ మీదుగా రోప్‌వే ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించి ఏళ్లు గడిచినా ఇది ఆచరణకు నోచుకోలేదు. అన్నవరానికి 18 కిలోమీటర్ల పరిధిలోనే సముద్ర తీరం ఉంది. ఇక్కడి బీచ్‌కు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజమహేంద్రవరంలో గోదావరి నదీ అందాలు, అక్కడి నుంచి పాపికొండలకు వెళ్లే ఏర్పాట్లు ఉన్నాయి. ఈ పరిస్థితిలో అన్నవరం దేవస్థానాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి నిలిపింది.

ఉపాధికి ఊతం

(మొదటి పేజీ తరువాయి) ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విశాఖపట్నంలో జరిగిన సమ్మెట్‌లో జిల్లాలో రూ.815 కోట్ల మేరకు పెట్టుబడులు పెట్టేందుకు 23 సంస్థలు ముందుకు వచ్చాయి. ఈ సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించే నాటికి 12,228 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. జిల్లాకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 23 సంస్థలతో ఒప్పందాలు జరగ్గా జులై చివరి నాటికి రాయవరం, జగ్గంపేట, పెద్దాపురం మండలాల్లో మూడు సంస్థలు తమ ఉత్పత్తులు ప్రారంభించాయి. రూ.9.12 కోట్లతో ప్రారంభించిన వీటి వల్ల 160 మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. పెద్దాపురం మండలంలో రూ.53.కోట్లతో వంటనూనె, గోధుమ పిండి ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఉత్పత్తి జరుగుతోంది. రెండు నెలల్లో ఇక్కడి నుంచి పూర్తి స్థాయిలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని సంబంధిత ప్రతినిధులు తెలిపారు. వివిధ ఆహార ఉత్పత్తులు, పండ్లు, రొయ్యల నిర్వహణకు సంబంధించి తొండంగి, తాళ్లరేవు, జగ్గంపేట, సామర్లకోట మండలాల పరిధిలో ఆరు పరిశ్రమల ఏర్పాటుకు రూ.129.5 కోట్లు పెట్టుబడులుగా పెట్టేందుకు వివిధ సంస్థలు ముందుకొచ్చాయి. ప్రస్తుతం ఇవన్నీ యంత్రాలను అమర్చి ప్రయోగాత్మక పరీక్షలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్రక్రియ పూర్తయితే వీటి ద్వారా 1,490 మందికి ఉపాధి లభించనుంది. మూడు, నాలుగు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశం ఉందని పరిశ్రమల శాఖ అధకారులు చెబుతున్నారు పండ్లు, జీడిపిక్కలు, పాలు, బేకరీ, రొయ్యల ఉత్పత్తి, ప్రాసెసింగ్‌కు సంబంధించి గొల్లప్రోలు మండలంలో నాలుగు, గండేపల్లిలో ఒకటి, అయినవిల్లిలో ఒక పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ఆరు సంస్థలు రూ.87.25 కోట్లు మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వీటికి సంబంధించి గొల్లప్రోలులో మూడు చోట్ల నిర్మాణాలు పూర్తవగా రొయ్యల పరిశ్రమకు సంబంధించి అయినవిల్లిలో 50 శాతం మేర నిర్మాణాలు చేపట్టారు. ఇతర చోట్ల వివిధ దశల్లో ఉన్నాయి. పెద్దాపురంలో రూ.16 కోట్లతో పాల ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ ముందుకు రాగా భూసేకరణకు సంబంధించి అడ్డంకులు తొలిగాయి. బ్యాంకు రుణం కోసం ఆ సంస్థ ప్రయత్నాలు చేస్తోంది.

జగ్గంపేటలో మెగాఫుడ్ పార్కు

జగ్గంపేట మండలంలో రూ.200 కోట్లతో మెగాఫుడ్ పార్కు ఏర్పాటుకు ఓ సంస్థ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి భూమి అందుబాటులో ఉన్నా ఏ సంస్థకు ఎక్కడ ఎంతమేర కేటాయించాలన్న అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. భూ కేటాయింపులు పూర్తయితే తప్ప ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసే పరిస్థితి లేదు. ఇది పూర్తయితే దాదాపు 2000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పశు, సముద్ర జీవాలకు ఆహార ఉత్పత్తుల ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు రూ.100 కోట్లతో ఓ సంస్థ ఒప్పందం చేసుకున్నా ఇప్పటి వరకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను (డీపీఆర్)జిల్లా అధికారులకు అందజేయలేదు. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థ ఈ యూనిట్‌ను తూర్పుగోదావరి లేదా విశాఖపట్నం జిల్లాల్లో ఎక్కడ ఏర్పాటు చేయాలన్న మీమాంశలో ఉంది. పెద్దాపురం పరిసరాల్లో ఓ సంస్థ రూ.ఏడు కోట్లతో ఇడ్లీ రవ్వ తయారీ యూనిట్‌కు ముందుకొచ్చినా ఇప్పటి వరకు డీపీఆర్ ఇవ్వలేదు. తమకు రెండు ఎకరాల స్థలం కావాలని సంస్థ ప్రతినిధులు విన్నవించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయితే తప్ప ముందుకెళ్లే పరిస్థితి లేదు. తాళ్లరేవు మండలంలో రూ.12 కోట్లతో రొయ్యల ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుకు ఓ సంస్థ ముందుకొచ్చినా ఇప్పటి వరకు కార్యాచరణ ప్రణాళికను జిల్లా అధికారులకు అందజేయలేదు. రాజమహేంద్రవరం గ్రామీణంలో రూ.1.2 కోట్లతో పచ్చళ్లు, మసాలా పౌడర్ల తయారీ పరిశ్రమకు సంబంధించి సదరు సంస్థ స్థలాన్ని ఎంపిక చేసుకుంది. దీని నిర్వహణకు సంబంధించి డీపీఆర్‌ను అధికారులకు అందజేయాల్సి ఉంది.

సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చర్యలు

జిల్లాలో పారిశ్రామభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతి సోమవారం తప్పని సరిగా అనుబంధ శాఖలతో సమావేశాన్ని నిర్వహించి సమస్యలుంటే పరిష్కారంపై సూచనలు చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జరిగిన 23 పారిశ్రామిక ఒప్పందాలకు సంబంధించి ఇప్పటికే మూడు ఉత్పత్తి ప్రారంభించాయి. మరో మూడు నెలల్లో ఒక సంస్థ తన ఉత్పతిని బయటకు పంపనుంది. మరో 12 సంస్థల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మార్చి నాటికి ఇవన్నీ తమ ఉత్పత్తులు మార్కెట్‌కు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రతి సంస్థకు ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాం.

- ఏవీ పటేల్, జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల శాఖ

విమానాశ్రయ సమాచారం

- **జెట్ ఎయిర్‌వేస్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.15, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 2.45
- **స్పైస్ జెట్:** సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: ఉదయం 11.30
- **ట్రూజెట్:** మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- బెంగళూరు, బయలుదేరు సమయం: ఉదయం 9.25, రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్, బయలుదేరు సమయం: మధ్యాహ్నం 1.30

-న్యూస్‌టుడే, కోరుకొండ

తొలి ఘట్టం సమాప్తం

(మొదటి పేజీ తరువాయి) ఎక్కువ మంది నామినేషన్లు వేసినా వారిని రెబల్స్‌గా పరిగణించడం లేదని ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప పేర్కొన్నారు. ఈనెల 16న పలువురు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటారని తెలిపారు.

వైకాపా సర్వే

నగరపాలక ఎన్నికల్లో బలమైన అభ్యర్థుల కోసం వైకాపా వేట కొనసాగిస్తూనే ఉంది. డివిజన్ల వారీగా అభ్యర్థుల ఎంపికపై ఆ పార్టీ నేతలు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతిపాదనలో ఉన్న అభ్యర్థులందరితో నామినేషన్లు వేయించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు తెలిపారు. నామినేషన్ వేసిన వారిలో బలమైన అభ్యర్థికే పార్టీ బీ-ఫారం అందిస్తామన్నారు. బీ-ఫారం అందని అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటారా..? లేక రెబల్స్‌గా పోటీలో కొనసాగుతారా..? అన్నది ఆ పార్టీ నేతలను కొంత అయోమయానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ 18 డివిజన్లలో పోటీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ పార్టీ నేతలు అభ్యర్థులతో నామినేషన్లు వేయించారు.



లాభాల పట్టు

✦ పట్టు సాగులో రాణిస్తున్న యువ రైతులు
✦ ఆధునిక, సాంకేతిక విధానంలో అధిక దిగుబడులు

వ్యవసాయం భారమై మాలాంటి అనుభవజ్ఞులు కాడెవదిలేస్తుండగా... ఏంట్రా..అబ్బాయిలు.. మీరు చదువుకున్నారు..చక్కగా పట్నం పోయి ఉద్యోగం చేసుకోక..వ్యవసాయం చేస్తారా..అంటూ కొందరు సలహాలు..మరికొందరు నవ్వుకున్నారు. అయినా ఆ యువకులు ఏమాత్రం నిరుత్సాహం చెందలేదు. పొలం బాటపట్టారు.. అప్పటి వరకూ సంప్రదాయ విధానాల్లో మల్బరీ సాగు చేసిన రైతులు ఆశ్చర్యపోయేలా..ఆచరించేలా వినూత్న విధానాలతో లాభాలు పట్టుకుని పట్టుగూళ్ల ఉత్పత్తిలో పైచేయి సాధించారు గొల్లప్రోలు మండలానికి చెందిన పలువురు యువకులు.

న్యూస్‌టుడే-గొల్లప్రోలు

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో 250 మందికిపైగా యువరైతులు మల్బరీసాగు..పట్టుగూళ్ల ఉత్పత్తితో 3 వేల మందికిపైగా కూలీలకు ఉపాధి కల్పిస్తున్నారు. బీటెక్, ఇంటర్, ఇతర డిగ్రీలు, పీజీలు చదివిన యువకులు సైతం పట్టుపురుగుల పెంపకం, మల్బరీతోటల సాగులో నెలకు రూ. 12 వేల నుంచి రూ.15 వేల వరకూ ఆదాయం పొందుతున్నారు. చేబ్రోలు గ్రామంలో 45ఏళ్లుగా పట్టుపురుగుల పెంపకం కొనసాగుతున్నా గత మూడేళ్లనుంచి యువరైతుల ప్రవేశంతో మల్బరీసాగు విస్తీర్ణం నాలుగైదురెట్లు పెరిగి జాతీయస్థాయిలో ఈ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. యువరైతుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో చేబ్రోలును ప్రత్యేక క్లస్టరుగా ఏర్పాటు చేస్తూ సెంట్రల్ సిల్క్‌బోర్డు అధికారులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 1350 ఎకరాల్లో మల్బరీసాగు జరుగుతుండగా, చేబ్రోలు గ్రామంలోనే వెయ్యి ఎకరాలకుపైగా విస్తీర్ణం ఉంది. గతంలో ఏడాదికి వంద టన్నుల పట్టుగూళ్ల ఉత్పత్తి లభించే స్థాయి నుంచి సంవత్సరానికి 500 టన్నుల ఉత్పత్తికి చేరింది.

ఆధునిక విధానాలతో అధిక దిగుబడులు

గతంలో కేవలం ఏడాదిలో 9 నెలలుమాత్రమే పట్టుపురుగులు పెంచుతూ ఆరేడు పంటలు తీసే స్థాయి నుంచి యువరైతులు షెడ్డుకు ఏర్పాటుచేసిన స్ప్రింక్లర్లు, టర్బోసిస్టం వంటి ఆధునిక పరికరాలతో షెడ్లలో ఉష్ణోగ్రతలు తగ్గించి ఏడాదికి 9 నుంచి 11 పంటలు సాగుచేస్తూ ఉద్యోగుల్లా నెలవారీ ఆదాయాన్ని పొందుతున్నారు. ప్రభుత్వం షెడ్ల నిర్మాణానికి, మల్బరీతోటల పెంపకానికి ఇచ్చే రాయితీలు, పట్టుగూళ్ల దిగుబడి ఆధారంగా అందించే ప్రోత్సాహకాలను యువకులు సద్వినియోగం చేసుకుంటున్నారు.

నెలకు రూ.లక్ష ఆదాయం పొందుతున్నా



నాలుగేళ్లక్రితం బిటెక్ పూర్తిచేసి పట్టుపురుగుల పెంపకాన్ని ప్రారంభించాను. ఆరు ఎకరాల సొంతపొలంలో మల్బరీతోటలు సాగుచేస్తూ పట్టుపురుగులు పెంచుతున్నాను. ఏడాదికి 9 నుంచి 10 పంటలు పండిస్తూ పట్టుగూళ్ల దిగుబడితో నెలకు రూ. లక్ష ఆదాయం పొందుతున్నాను. మా గ్రామంలో పట్టుపరిశ్రమ అభివృద్ధి చెందడంతో రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగవ్వడంతోపాటు కూలీలందరికీ పనులు లభిస్తున్నాయి.

- ఉలవకాయల నరేంద్ర, చేబ్రోలు

ఏటా మంచి ఆదాయం



ఇంటర్ పూర్తిచేసిన తరువాత 6 ఎకరాల పొలాన్ని కౌలుకుతీసుకుని మల్బరీ సాగుచేపట్టాను. ఏడాదికి 10 పంటలు చొప్పున పండిస్తూ రూ. 7 లక్షల వరకూ ఆదాయం పొందుతున్నా. షెడ్డుకు స్ప్రింక్లర్లు అమర్చి వేడిని తగ్గిస్తూ వేసవిలోనూ దిగుబడులు సాధిస్తున్నాను.

- పుప్పాల శివ, చేబ్రోలు

కష్టానికి మించిన ప్రతిఫలం



ప్రభుత్వపరంగా అందిస్తున్న రాయితీలు ప్రోత్సాహకరంగా ఉండడంతో ఎకరంన్నర సొంత పొలంతో పాటు నాలుగున్నర ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. నాలుగేళ్లనుంచి నా కష్టానికి మించిన ప్రతిఫలం వస్తోంది. ఏడాదికి 9, 10 చొప్పున పంటలు పండిస్తూ రూ. 6 లక్షల నుంచి రూ.7 లక్షలు సంవత్సర ఆదాయం పొందుతున్నాను.

- ఓరుగంటి దుర్గారామారావు, చేబ్రోలు

ఎకరం కౌలు రూ.50వేలు



రెండు ఎకరాలు సొంతపొలంతో పాటు ఎకరాకు రూ. 50 వేలు చొప్పున మరో 3 ఎకరాలు కౌలుకు తీసుకుని మల్బరీతోట సాగుచేస్తూ ఏడాదికి 10 సార్లు పట్టుగూళ్ల ఉత్పత్తి సాధిస్తున్నా. గత ఏడాది రూ. 6 లక్షలు సంవత్సరాదాయం లభించింది. పట్టు లాభదాయకంగా ఉండడంతో ఇక్కడి భూములకు గిరాకీ పెరిగింది. ఎకరం కౌలు రూ.50 వేలు ఉందంటే ఈ రంగంలో లాభాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు.

- ఓరుగంటి సోమరాజు, చేబ్రోలు

వారసత్వంగా ఇచ్చేద్దాం

ఆత్మీయతలు, అనుబంధాలే సిరిసంపదలు

కుటుంబ జీవనానికి అవే మార్గదర్శకాలు

నేడు జాతీయ కుటుంబ దినోత్సవం



సంక్రాంతి సందర్భంగా కలుసుకున్న ఉయ్యూరివారిమెరకలోని చెంపాటి వారి కుటుంబం (దాచిన చిత్రం)

అ.. అంటే అమ్మ. ఆ.. అనగా ఆవు. మనమెంత ఎలక్ట్రానిక్ యుగంలోకి వెళ్లినా ఇ అంటే ఇల్లే! అదే మనల్ని తీర్చిదిద్దే కుటుంబం.. అక్షరక్రమం ప్రతి అక్షరానికో అద్భుతమైన అర్థాన్నిచ్చి దానినే సంస్కారవంతమైన సంప్రదాయానికి బలమైన బీజంగా వేసింది. ఎదుగుదల మానవాభివృద్ధికి అవసరం. మార్పును నిత్యనూతనంగా ఆహ్వానించడం అంతకన్నా ప్రధానం. సిరిసంపదలు ఒక్కటే వారసత్వంగా వస్తే చాలదు. అవే సర్వస్వం అనుకుని నేను అన్న భావనతోనే కూరుకుపోతే మిగిలేది నిరాశా నిస్పృహలే. ఆత్మీయతలు, అనురాగాలు, అనుబంధాలు, నైతిక విలువలు, చక్కని ఆలోచన విధానాలు, సేవాగుణం ఇవన్నీ మనకు సొంతమైతే అవే మన ఇంటికి నిత్య సోయగాలతో విరాజిల్లే పరిమళాలవుతాయి. ఆస్తిపాస్తులతోపాటు కుటుంబ వ్యవస్థలోని విలువలు, ఆదర్శాలను తరం నుంచి మరో తరానికి వారసత్వంగా ఇచ్చి సురక్షితంగా కాపాడుకుందాం. అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుద్దాం.

-న్యూస్‌టుడే, మామిడికుదురు

కుటుంబ వ్యవస్థకు సమున్నత ప్రాధాన్యాన్ని ఇచ్చేలా అన్ని ప్రభుత్వాలు నడుచుకోవాలని ఐక్యరాజ్య సమితి 1993వ సంవత్సరంలో నిర్వహించిన సర్వసభ్య సాధారణ సమావేశంలో నిర్ణయించింది. చక్కని కుటుంబ వ్యవస్థ ఉంటే విశ్వమంతటా శాంతి పునరుద్ధరణ జరుగుతుందని అభిలషించింది. ప్రపంచ వ్యాప్తంగా ఏటా మే 15న కుటుంబ దినోత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. జాతీయ స్థాయిలో ఆయా దేశాలు ఇందుకు అనుకూలమైన రోజున దీనిని అమలు చేయాలని సూచించింది. దాని ప్రకారమే మన దేశంలో 1994 నుంచి ఏటా ఆగస్టు 11న కుటుంబ దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ఆ దిశగా అవగాహన సదస్సులతో చైతన్యం తుల్లి చేసేందుకు కార్యక్రమాల్ని నిర్వహించుకుంటున్నాం.

అభివృద్ధి ఎక్కడ జరగాలన్నా అది కుటుంబ వ్యవస్థపైనే ఆధారపడి ఉంటుందన్నది అక్షర సత్యం. ఉన్నత భావాలతో కుటుంబం మలిచిన మనిషి ఎందులోనైనా రాణిస్తాడు. ఈ చిన్ని సత్యాన్ని గ్రహించలేకనే ఎన్నో కుటుంబాలు అరమరికలతో అస్తవ్యస్తంగా మారుతున్నాయి. మానవ సంబంధాలను మసకబారుస్తున్నాయి. విలువలు, సంప్రదాయాలను విస్మరించి అభద్రత వైపు వెళ్లి చేసిన తప్పిదాలను తలచుకుని పశ్చాత్తాపంలో కూరుకుపోతున్నాయి. తరతరాలుగా కుటుంబాన్ని ఉన్నతంగా నిలబెట్టుకుంటూ నైతిక విలువలను కాపాడుకుంటూ ఉమ్మడి, ఆదర్శ కుటుంబాలు నేటికీ చక్కని ప్రేరణగా నిలుస్తున్నాయి. ఉద్యోగ, వ్యాపార రీత్యా వేర్వేరుగా ఉంటున్న కుటుంబాలూ సంపాదనకన్నా ఆత్మీయతలు, అనుబంధాలకే అధిక ప్రాధాన్యాన్నిస్తున్నాయి. ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో పండుగలు జరుపుకొంటూ, విహారాలు చేస్తూ కలిసిమెలిసి ఉంటున్నారు. చక్కని సమన్వయంతో కుటుంబ సంస్కృతిని కాపాడుకుంటూ పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ ఆదర్శాలే అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిస్తే కుటుంబ విజయానికి చక్కని సోపానాలవుతాయి. నేడు 'కుటుంబ దినోత్సవం' సందర్భంగా ఉమ్మడి కుటుంబాలు, ఆదర్శ కుటుంబాల్లో నిత్యనూతనంగా పొంగుతున్న సుఖసంతోషాలు, వెల్లివిరుస్తున్న ఉత్సాహాలను అందరికీ విశదం చేసే కథనమిది..

చక్కగా ఆలోచిస్తే.. అలానే చిగురిస్తుంది

స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటే మనసులో నుంచి చక్కని భావనలు చిగురిస్తాయి. అందరిలోనూ ఇదే దృక్పథం తొణికిసలాడితే ఆ ఇల్లంతా నందనవనమే అవుతుంది. మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన చిట్టూరి బుల్లియ్య కుటుంబం ఇలానే ఉమ్మడిగా ఉంటూ మార్గదర్శకంగా నిలుస్తోంది. సహకార శాఖలో ఆడిటర్‌గా పని చేసిన ఆయన ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నారు. పెద్ద కుమారుడు రామకృష్ణ సేంద్రియ వ్యవసాయంలో మక్కువ చూపుతున్నారు. రెండో కుమారుడు లక్ష్మీనారాయణ ఉపాధి హామీ పథకంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. అంతా ఒకే ఇంటిలో ఉంటూ తండ్రి బాటలోనే నడుస్తున్నారు. 10 ఎకరాల్లో వరి, 2 ఎకరాల్లో కొబ్బరి తోటలు విస్తరించేలా అభివృద్ధి చేసుకుని సొంతగానే వ్యవసాయం చేసుకోవడంలో అంతా సమష్టిగా పరిశ్రమిస్తున్నారు. పండుగలు, శుభకార్యాలను అంతా కలిసే చక్కగా నిర్వహించుకుంటారు. బుల్లియ్య ఉమ్మడి కుటుంబం నుంచే ఎదిగారు. అందులోని ఆనందాన్ని, ఆప్యాయతలను ఆయన ఆస్వాదించడమే కాకుండా తన కుమారులు, మనవళ్లు, మనుమరాండ్రు ఇవే నైతిక విలువలు, ఆలోచనా విధానాలతో నడచుకునేలా తీర్చిదిద్దారు. సామాజిక కార్యక్రమాల్లోనూ ఇతోధికంగా కృషి చేస్తున్నారు. ఇలా ఒకరికొకరు కుటుంబ బాధ్యతలు, సంప్రదాయాలను అందిపుచ్చుకుంటే అవి ఎందరికో స్ఫూర్తిమంతంగా నిలుస్తాయి. చక్కని కుటుంబ వ్యవస్థ అంతటా నిరంతరాయంగా వెలుగొందుతుంది.



నగరంలోని బుల్లియ్య ఆదర్శ కుటుంబం

ఇది కుటుంబ విజయమే

దాదాపు 70 ఏళ్లుగా వారంతా కలిసిమెలిసి ఉంటున్నారు. వందేళ్ల కాలం నాటి ఇంటిని పదిలంగా చూసుకుంటూ ఆనందోత్సాహాలను పంచుకుంటున్నారు. వ్యాపారపరంగానూ ఉమ్మడి నిర్వహణతోనే అన్నింటా సత్ఫలితాలను సొంతం చేసుకుంటున్న రాజోలు మండలం తాటిపాకకు చెందిన లక్కింశెట్టి వెంకటేశ్వరరావు సహా ఐదుగురు సోదరులు ఆదర్శంగా నిలుస్తున్నారు. పండగలొస్తే చాలు మరింత ఆప్యాయతలను పంచుకుంటారు. అంతా సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటారు. పెద్దన్నయ్య మాటంటే నాగేశ్వరరావు, హనుమంతరావు, వెంకన్న, హరనాథ్‌లకు శిరోధార్యం. ధాన్యం, కిరాణా, బంగారు దుకాణాలతో వ్యాపారాలను చక్కగా కలిసే నిర్వహించుకుంటారు. చక్కని నైతిక విలువలతో పిల్లల్ని బాగా చదివించారు. వ్యాపారానికి, కుటుంబానికి సమయాలను కేటాయించుకుంటూ అంతా నిర్దేశించిన ప్రాధాన్యాలతో అన్నింటా అభివృద్ధిపథంలో ఉంటున్నారు. ఆ ఇంట్లో 18 మందికి పెళ్లిళ్లు చేశారు. 11 మంది మనవలు, మనుమరాండ్రు ఉన్నారు. తమ తండ్రి చినసత్యనారాయణమూర్తి నుంచి వారసత్వంగా తీసుకున్న అనుబంధం, ఆత్మీయతలను మరింత విరాజిల్లేలా చేసుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ తమ వంతు బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఒకే ఇంట్లో ఉంటూ అంతా కలిసే భోజనాలు చేస్తూ చక్కని నిర్ణయాలతో ఐక్యంగా, ఆదర్శంగా నిలుస్తున్నారు. క్రమశిక్షణే కుటుంబ విజయానికి పునాదిగా నిలుస్తుంది. నిత్య నూతన ఆనందానికి ఏదైనా ఔషధం ఉందంటే అది చక్కని కుటుంబ వాతావరణమే అవుతుంది. బంధాల్నీ అనుబంధాల్నీ ఆస్తిపాస్తులకన్నా అపురూపంగా చూసుకోవడమే ఆ కుటుంబ విజయ నేపథ్యమైంది.



తాటిపాకలోని లక్కింశెట్టివారి ఉమ్మడి కుటుంబం

ఎక్కడున్నా..రెక్కలు కట్టుకుని

ఉద్యోగ, ఉపాధి రీత్యా కొన్ని కుటుంబాలు వేర్వేరు చోట్ల ఉంటున్నా వారిలో ఏ క్షణంలోనూ ఆప్యాయతలు తరిగిపోవడం లేదు. సంప్రదాయాలను ఎప్పుడూ మరచిపోవడం లేదు. అవి మరింత ద్విగుణీకృతమై పూల కొమ్మల్లా చక్కని సొబగులను అద్దుకుంటున్నాయి. ఖాళీ సమయం దొరికిందంటే చాలు అంతా కలుసుకుంటూ అనుబంధాలతో మరింత ఆనందాన్ని నింపుకొంటున్నారు. పండగలొస్తే ఇక చెప్పాల్సిన అవసరమే లేదు. క్షణమైనా తీరిక లేకపోయినా సమయాన్ని కేటాయించుకుని ఇంటిల్లిపాదీ కలుసుకుంటున్నారు. గోదావరి జిల్లాలో సంక్రాంతి, దీపావళి, వినాయక చవితి, దసరాతోపాటు గ్రామాల్లో జరిగే అమ్మవారి జాతరోత్సవాలకు అంతా తరలిరావడం ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరింత ఎక్కువగా కనిపిస్తుంది. ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లిలోని కాళి లక్ష్మణస్వామి కుటుంబీకులు దేశ, విదేశాల్లో ఉన్నా సంక్రాంతి వస్తే ఇల్లే వారికి సర్వస్వం అవుతుంది. రాజోలు మండలం కడలికి చెందిన కంచర్ల సోమరాజు, సత్యవతి దంపతుల కుటుంబీకులు దేశ విదేశాల నుంచి వచ్చి గత సంక్రాంతికి గ్రామంలో ఆనందోత్సాహాలను పంచుకున్నారు. సఖినేటిపల్లి మండలం ఉయ్యూరివారిమెరకకు చెందిన చెంపాటి వారి కుటుంబ సభ్యులు ఏటా సంక్రాంతి సమయంలో కలుసుకుని అనుబంధాలు, ఆప్యాయతలను ఆస్వాదిస్తుంటారు. నవతరంలోనూ ఇదే స్ఫూర్తి మరింత దేదీప్యమానంగా వెలిగితే, బాల్యం నుంచే అందరికీ చక్కని దృక్పథం అలవడితే కుటుంబ వ్యవస్థకు అదే శక్తిమంతమైన పునాది అవుతుంది.




పర్వదినంలో కలుసుకున్న కడలి కంచర్ల వారి కుటుంబం (దాచిన చిత్రం)

విడిగా ఉన్నా.. కలివిడిగా

ప్రత్తిపాడు: కుటుంబాలు విడివిడిగా ఉన్నా.. కలివిడిగా నివసించడం.. పండగొచ్చినా, సందడొచ్చినా, ఏ చిన్న కారణం అనిపించినా.. ఇంటిల్లపాదీ ఓ చోట కలవడం.. నలుగురు సభ్యులున్న కుటుంబం చుట్టూ ఉన్న ఇళ్లతో బంధాలను అల్లుకోవడం ఉపప్రణాళిక మన్యం, ఏజెన్సీలో కళకడుతుంది. వసుధైక కుటుంబ భావన కళ్లకు కడుతుంది. ప్రపంచం గుప్పెట్లోకి వచ్చి.. నలుగురున్న ఇంట్లో అరచేతిని (చరవాణి) చూసుకుంటూ ఏకాకి అవుతన్న తీరు విస్తరించగా.. ఉపప్రణాళిక మాత్రం ఉమ్మడి కుటుంబంలా ముచ్చట అవుతుంది. గూడెంలో పిల్లా పెద్దా ఎవరైనా ఏకవచన సంబోధనే వినిపిస్తుంది. పిలుపులోనే అంతరాలు లేనంత ఆత్మీయత కనిపిస్తుంది. కష్టసుఖాలను కలిసికట్టుగా ఆస్వాదించే తీరు గిరి వాకిట్లోనే ముచ్చటవుతుంది. ప్రత్తిపాడు మండలం కొండల్లో ఉన్న వంతాడ.. బురదకోట, బాపన్నధార గ్రామాలే కాదు. కొండ దిగువన ఉన్న బవురువాక, పెదమల్లాపురం తదితర కుగ్రామాల్లో ఇళ్లన్నీ చెట్టాపట్టాలేసుకొనే ఉంటాయి. ఇక్కడి జనం ఆధునికమవుతున్నా... వసతులు పెరుగుతున్నా.. ఇళ్లమధ్య అడ్డుగోడల్లేకుండా మసలడం.. గిరిపుత్రుల నైజం. ఒక్కో పల్లె ఆస్తులు, అంతరాలు తొంగి చూడని ఉమ్మడి కుటుంబం



గూడెంలో ఏ చిన్న కారణం ఉన్నా కుటుంబాలతో రావాల్సిందే బురదకోటలో



సంఘం ఆధ్వర్యంలో వృద్ధులను సత్కరిస్తున్న దృశ్యం

ఐక్యతే వారి బలం.. అందరికీ ఆదర్శం

జిల్లాకే తలమానికంగా కొత్తపేట పింఛనర్ల సంఘం

న్యూస్‌టుడే, కొత్తపేట

ఐక్యంగా ఉంటే వయసుతో పని లేకుండా ఏదైనా సాధించవచ్చని కొత్తపేట తాలూకా ప్రభుత్వ పింఛనర్ల సంఘ సభ్యులు నిరూపించారు. నేడు జిల్లాలోనే అందరికీ ఆదర్శంగా నిలిచారు. సంఘం ఏర్పాటు చేసుకుంటే తమతోపాటు పదిమందికి సేవలందించవచ్చని పూర్వం తాలూకాగా ఉన్న సమయంలో కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, పి.గన్నవరం మండలాలకు చెందిన పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఆలోచన వచ్చింది. 2003లో 80 మందితో ఏర్పాటు చేసిన ఈ సంఘం 1010 మంది సభ్యులకు చేరింది. అన్ని సౌకర్యాలతో భవనం నిర్మించుకోవడంతోపాటు సంఘపరంగా సభ్యులను గౌరవించుకోవడం, సేవాకార్యక్రమాలు నిర్వహించడంతో పలువురి మన్ననలు పొందుతున్నారు.

సమష్టి కృషితో సమకూరిన వసతులు

తొలుత జీవితకాల సభ్యత్వం కింద రూ.150, సంవత్సర చందా కింద రూ.25 ఉండగా ప్రస్తుతం రూ.250 వసూలు చేస్తున్నారు. సంఘానికి భవనం నిర్మించుకోవాలని తలచి అప్పటి సర్పంచి ప్రస్తుత శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యంను స్థలం కోరడంతో స్పందించిన ఆయన వి.కె.వి. డిగ్రీ కళాశాల పక్కనే ఉన్న 9 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. అప్పట్లో శాసనసభ్యుడుగా ఉన్న చిర్ల జగ్గిరెడ్డి భవన నిర్మాణానికి రూ.8.50 లక్షల నిధులు మంజూరు చేశారు. దాంతో శాసనసభ్యుడి తాత, సమితి మాజీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి పేరు మీద జగ్గిరెడ్డి మెమోరియల్ పింఛనర్ల సంఘ భవనంగా నామకరణం చేశారు. భవనంపై అంతస్తులో కల్యాణ మండపాన్ని నిర్మించేందుకు 2012లో శాసనసభ్యుడు బండారు సత్యానందరావు రెండు దశల్లో రూ.9.50 లక్షల నిధులు మంజూరు చేశారు. దాంతో దానికి బండారు సత్యానందరావు పెన్షనర్ల ఫంక్షన్ హాలుగా నామకరణం చేశారు. నేతలు ఇచ్చిన నిధులకు తోడు సంఘ పరంగా సమకూర్చుకున్న రూ.9 లక్షలు వెచ్చించి భవనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకున్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు బీర జోసెఫ్, తన భార్య ఎలిజబెత్ స్మారకార్థం రూ.55 వేలతో వంటషెడ్డు నిర్మించారు. మరో విశ్రాంత ఇంజినీరింగ్ అధికారి దాట్ల సూర్యనారాయణరాజు రూ.57 వేలతో ఫంక్షన్ హాలుకు సీలింగ్ చేయించగా మరో దాత డా.కృష్ణబ్రహ్మం భవనానికి విద్యుత్తు సౌకర్యం కల్పించారు.

అందించే సేవా కార్యక్రమాలు

సంఘ సభ్యులకు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏటా నవంబరు నెలలో పెన్షనర్లు జీవించి ఉన్నట్లు ఉపఖజానా కార్యాలయానికి సమర్పించవలసిన ధ్రువీకరణ పత్రాలు, ఆరోగ్యపరంగా పెన్షనర్లకు ప్రభుత్వం అందించే రీయింబర్స్‌మెంట్ ప్రతిపాదనలు, వైధవ్యం, విడాకులు పొందిన వారికి సంబంధించి అందించవలసిన పెన్షన్లు అందేందుకు ప్రభుత్వానికి సమర్పించాల్సిన నివేదికలు, బ్యాంకుల్లో ఉమ్మడి ఖాతాల ఏర్పాటు, వయసు ప్రాతిపదికన పెరిగే పెన్షన్లలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయడం, మృతి చెందిన ఫెన్షనర్లకు దహన సంస్కారాలకు ప్రభుత్వం నుంచి అందవలసిన పరిహారం తక్షణమే అందేందుకు చర్యలు, పాన్‌కార్డులు, బ్యాంకుల్లో రుణాలు, మృతిచెందిన వారి ఫెన్షన్ వారి బంధువులకు బదలాయించే పక్రియలు దగ్గరుంచి చేయిస్తుంటారు. ● వయస్సు మీదపడిన ఫెన్షనర్లలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుంటారు. ● ఏటా మూడు నాలుగు పర్యాయాలు రాజమహేంద్రవరం గౌతమీ నేత్రాలయ, కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడం, మందులు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, సాధారణ వ్యాధులకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.



సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరం

సామాన్యులకు చేరువలో కల్యాణమండపం... అందరి సహకారంతో నిర్మించిన కల్యాణమండపంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వివాహాది శుభకార్యాలకు భవనం రెండో అంతస్తును నామమాత్రపు రుసుముగా అందిస్తారు. మూడో అంతస్తులో రూ.2 లక్షలతో రేకుల షెడ్డు నిర్మించి దానిని భోజనశాలగా మార్చారు.

సంఘ కార్యవర్గం ఇదే... అధ్యక్షుడిగా మల్లిపూడి గౌరీశంకరం, అజ్జరపు వెంకటసుబ్బారావు(ప్రధాన కార్యదర్శి), నల్లా సత్యనారాయణమూర్తి, మాకే నరసింహమూర్తి, పడాల సత్యనారాయణరెడ్డి, కడలి సత్యనారాయణ, పడాల పేర్రెడ్డి(ఉపాధ్యక్షులు), వై.సి.రామన్న, దామోదర సత్యనారాయణ, వై.వి.ఎస్.ప్రసాదరావు(సంయుక్త కార్యదర్శులు), ఎస్.వి.రమణమూర్తి(కోశాధికారి)తో పాటు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

ఎంతో సంతృప్తి కలుగుతుంది



సంఘ పరంగా అందించే సేవలతో ఎంతో మానసిక సంతృప్తి కలుగుతుంది. మేము నిర్వహించే కార్యక్రమాలకు శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, శాసనసభ్యుడు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ శాసనసభ్యుడు బండారు సత్యానందరావుతో పాటు అన్ని పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకరిస్తున్నారు.

-మంగిపూడి గౌరీశంకరం, అధ్యక్షుడు

సేవలు మరింత విస్తృతం చేస్తాం



సంఘ పరంగా ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వీటిని మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తాం. అలాగే మేము పింఛనర్లకు అందిస్తున్న సేవల్లో భాగంగా తాలూకా పరిధిలో గల 16 జాతీయ బ్యాంకులు, ఉపఖజానా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఎంతో తోడ్పాటునిస్తున్నారు.

-అజ్జరపు వెంకటసుబ్బారావు, ప్రధాన కార్యదర్శి

హాయ్! బుజ్జీ!!

లంచ్‌బాక్స్‌లు చూడండి... తినడం కుదరదండి!

> నీకో లక్ష్యం ఉండటమే కాదు, దాన్ని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా సాధించుకునేలా వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి
> - అబ్దుల్ కలాం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Puff = ఊదుట, ఉబ్బు
- కలహం = పోట్లాట

నవ్వుల జల్లులు!

శీను: అమ్మా! పక్కింటాంటీ ఏంటి, కర్ర పట్టుకుని నీ వెనకే తిరుగుతోంది?

తల్లి: నేను కట్టుకున్నది ఆవిడ పట్టుచీరలే!

- తోట తిరుపతిరావు, విశాఖపట్నం

తల్లి: గోడను అలా భూతద్దం పెట్టి చూస్తున్నావేంటి?

బిట్టు: నువ్వే కదమ్మా గోడలకు చెవులుంటాయన్నావు. అందుకే వెతుకుతున్నా!

- మంగళపల్లి కొమురయ్య, తొర్రూరు

చిలిపి ప్రశ్న

పరుగులు ఎక్కడ తీస్తారు?

- ఎం. నాగభూషణం, మహబూబ్‌నగర్

స్కూలుకు పుస్తకాలతో పాటు తప్పకుండా తీసుకుపోయేదేంటి? ఒక్క నిమిషం ఆలోచించైనా టిఫిన్ బాక్స్ అని చెప్పేస్తాం. ఎందుకంటే అది కూడా మనం బడికి తీసుకుపోయే వాటిల్లో ముఖ్యమైంది. అందుకే ఇష్టమైన కార్టూన్‌పాత్రల బొమ్మలతో, రంగు రంగుల్లో మనకు నచ్చిన ఆకారాల్లో ఉన్న డబ్బాలను కొనుక్కుంటాం. సరేగానీ ఇదంతా ఇప్పుడెందుకు అనే సందేహం వచ్చిందా?

- రకరకాల భోజన డబ్బాలతో ఉందో ప్రదర్శనశాల. పేరు 'లంచ్‌బాక్స్ మ్యూజియం'. అతి పెద్దది కూడా. చూడాలంటే అమెరికా జార్జియాలోని కొలంబస్‌కు వెళ్లాల్సిందే.
- ఇందులో అడుగుపెట్టగానే ఒకటి కాదు రెండు కాదు వరుసల్లో పేర్చిన బోలెడు డబ్బాలు కనిపిస్తాయి. వీటి సంఖ్య దాదాపు 3,500. ప్లాస్టిక్, మెటల్ వంటి రకరకాల పదార్థాలతో చేసినవి ఇవన్నీ.
- అలెన్ ఉడాల్ అనే తాతయ్య సేకరించి పెట్టారీ డబ్బాలన్నింటినీ. 1990 నుంచి ఈ పని మొదలుపెట్టాడట. అలా ఆనాటి డబ్బాల నుంచి అంటే మన నాన్నలు బడికి తీసుకెళ్లిన వాటి నుంచి ఇప్పటి కొత్తరకం లంచ్‌బాక్స్‌ల వరకూ చూడొచ్చు.



మీకు తెలుసా?

- పనిచేసే దగ్గరకు డబ్బాలో భోజనం తీసుకెళ్లే పద్ధతి 200 సంవత్సరాల క్రితమే మొదలైంది.
- 1950 నుంచి 1970ల్లో టిఫిన్ - లంచ్ బాక్స్‌ల అలవాటు ఎక్కువగా పెరిగిందట. రకరకాల అలంకరణలతో మార్కెట్లోకి వచ్చాయట.

ఎటు చదివినా ఒకటే!

BUSH SAW
SUNUNU SWASH
SUB.

ఐదు తేడాలు కనుక్కోండి





జవాబులు: చిలిపిప్రశ్న: నేలపైన! సరదా వాక్యాలు: 1. తల 2. వెంట్రుక 3. నోరు 4. కడుపు 5. పేగు 6. అరచేతి 7. చేతులు ఒక్కటి చాలు: 1. మాత 2. మూత 3. దాత 4. ఈత 5. తాత 6. పీత 7. జత ఐదు తేడాలు కనుక్కోండి: ఎలుగు తోక, నోరు, పెంగ్విన్ కాలు, రెక్క, గొడుగు

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

Z	B	W	K	X	B	R	V	P	L	A	E	V	O	Z
J	P	R	A	J	V	U	O	E	Y	D	R	T	Q	T
P	C	A	L	E	C	N	A	D	U	O	U	B	G	Q
R	I	W	R	A	U	I	F	F	V	X	T	O	K	T
O	S	S	F	T	W	V	G	C	E	D	U	I	R	H
G	U	Q	D	Y	Y	E	A	D	K	A	F	K	E	P
R	M	A	C	N	G	R	O	C	O	L	L	E	G	E
A	L	Z	A	O	E	S	D	A	N	G	S	C	W	A
M	O	Y	R	W	S	I	O	Z	W	T	U	T	S	K
M	O	Q	D	K	N	T	R	B	O	N	C	X	Y	D
X	H	P	S	N	E	Y	H	F	G	R	C	E	S	F
W	C	H	E	N	O	I	T	A	R	B	E	L	E	C
N	S	R	K	V	A	S	G	I	F	T	S	C	U	A
A	B	I	B	G	D	X	C	W	W	R	S	P	K	P
W	A	W	A	R	D	S	S	P	E	C	I	A	L	E

SUCCESS, FUTURE, PROUD, PARTY, GIFT, DINNER, DANCE, GOWN, MUSIC, FRIENDS, CARDS, CELEBRATION, SPECIAL, COLLEGE

సరదా వాక్యాలు

కింది ఖాళీల్లో సరైన శరీర భాగాల పేర్లు రాస్తే వాక్యాలు అర్థవంతం అవుతాయి.

1. ☐☐ ప్రాణం తోకకు వచ్చింది.
2. ☐☐☐ వాసిలో ప్రమాదం తప్పింది.
3. ☐☐ మంచిదైతే ఊరు మంచిదవుతుంది.
4. ☐☐☐ చించుకుంటే కాళ్లమీద పడినట్లు
5. ☐☐ బంధం ఎంతో గొప్పది
6. ☐☐☐☐ లో వైకుంఠం చూపించినట్లు
7. ☐☐☐ కాలాక ఆకులుపట్టుకున్నా లాభం లేదు

- ఆర్. టీనా శ్రీభవిష్య, విజయనగరం

మంచు గడ్డలు మునగవెందుకు?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: మంచు గడ్డలు నీటిలో ఎందుకు మునగవు?

- *బి. రాజేశ్వర్, పాన్కల్*

జవాబు: ఏయే ద్రవాల్లో ఏయే పదార్థాలు మునుగుతాయో లేదా తేలుతాయో తెలిపే ప్లవన సూత్రాలు పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి. ఒక ద్రవపు సాంద్రత కన్నా అందులో పడిన వస్తువు సాంద్రత తక్కువైతే ఆ పదార్థం తేలుతుందని ఎక్కువైతే మునుగుతుందని, సమానమైతే మునగకుండా తేలకుండా మధ్యలో వేలాడుతుందని ఆ సూత్రాలు తెలుపుతాయి. నీటి సాంద్రతకన్నా మంచు గడ్డ సాంద్రత తక్కువ. అందువల్లే మంచు గడ్డలు నీటిపై తేలుతున్నాయి. ప్రకృతిరీత్యా ఈ ధర్మం ఉండటం వల్లే చాలా తక్కువ ఉష్ణోగ్రత ఉన్న ధ్రువ ప్రాంతాలు, చలి ప్రాంతాల్లో ఉన్న సముద్రపు నీటిపై మంచుగడ్డలు ఉన్నా, కింద ఉన్న నీరు ద్రవరూపంలో ఉండటం వల్ల జలచరాలు బతుకుతున్నాయి. మరో తమాషా ఏంటంటే పైన మంచు గడ్డల బరువు వల్ల కిందున్న నీరు గడ్డకట్టే లక్షణం ఇంకా తగ్గిపోయి ద్రవ రూపంలోనే ఉంటుంది.



- *ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)*

ఒక్కటి చాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Mother ☐ త
2. Lid ☐ త
3. Donor ☐ త
4. Swim ☐ త
5. Grandfather ☐ త
6. Crab ☐ త
7. Pair ☐ త



సినిమారోడ్డులో కార్యకర్తల కోలాహలం



ముచ్చటగా ముగ్గురు...: జగన్నాథపురం పరదేశిపేట ఉన్నత పాఠశాల్లో నామపత్రాలు ఇచ్చేందుకు వచ్చిన 25, 26 డివిజన్ల భాజపా, తెదేపా, వైకాపా అభ్యర్థులు



బడి... ఏలుబడి

ఒకవైపు తరగతి... మరోవైపు నామపత్రాల సందడి.. సీబీఎం పాఠశాలలో కనిపించిన దృశ్యమిది



9వ వార్డులో పోటీకి నామపత్రాలు దాఖలు చేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య



ఇన్‌ఛార్జిలదే కీలకపాత్ర

ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో పార్టీకి విజయాన్ని చేకూర్చటంలో ఇన్‌ఛార్జీలదే కీలక పాత్రని ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబుతో కలిసి నగరపాలక సంస్థ ఎన్నికలకు నియమించిన డివిజన్ ఇన్‌ఛార్జిలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక దగ్గర్నుంచి, డివిజన్లలో ఎన్నికల ప్రచారం, వ్యూహాలు తదితర బాధ్యతలను ఇన్‌ఛార్జిలకు అప్పగించామన్నారు. డివిజన్‌లో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని గెలుపునకు బాటలు వేయాలని కోరారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించి విజయాన్ని చేకూర్చాలని ఇన్‌ఛార్జిలను కోరారు. అభ్యర్థుల ఎంపికకు క్షేత్రస్థాయిలో ఇన్‌ఛార్జిలు సేకరించిన సర్వే వివరాలను కూడా పరిగణలోకి తీసుకుని అధిష్టానానికి నివేదించాలన్నారు. ఎన్నికలు ముగిసేవరకూ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు తీసుకున్న నాయకులు అందుబాటులోనే ఉండాలని సూచించారు. ప్రస్తుతం నగరంలో దాదాపుగా అన్నివార్డుల్లోనూ పార్టీకి అనుకూల పరిస్థితులే ఉన్నాయన్నారు. మిత్రపక్షం భాజపాతో కూడా సీట్ల సర్దుబాటు విషయంలో ఎటువంటి బేధాభిప్రాయాలులేవన్నారు.




పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జిలతో మాట్లాడుతున్న చినరాజప్ప, చిత్రంలో నామన, వరుపుల, బండారు, వేగుళ్ల తదితరులు

ఈవీఎంలు సిద్ధం



కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు(ఈవీఎం) సిద్ధం చేశారు. మొత్తం 48 డివిజన్లకు ఈనెల 29న పోలింగ్ నిర్వహించనున్నారు. గరువారంతో నామపత్రాల స్వీకరణ ప్రక్రియ పూర్తయ్యింది. ఈనెల 16వ తేదీతో నామపత్రాల ఉపసంహరణ గడువు ముగియనుంది. ఆ తరువాత ఒక్కో డివిజన్ నుంచి ఎంత మంది బరిలో నిలిచేది తెలుసుంది. దాని ఆధారంగా బ్యాలెట్ ప్రతాలు సిద్ధం చేస్తారు. వీటిని ఈవీఎంల్లో నిక్షిప్తం చేయనున్నారు. 48 డివిజన్లకు పోలింగ్ నిర్వహించటానికి 196 కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీని ప్రకారం ఎన్నికల నిర్వహణకు 196 ఈవీఎంలను సిద్ధం చేస్తున్నారు. అదనంగా కొన్నింటిని రిజర్వులో ఉంచనున్నారు. ఇప్పటికే ఒక దఫా ఈవీఎంల పరిశీలన పూర్తి చేశారు. ఈనెల 16 తరువాత మళ్లీ వీటిని పరిశీలించనున్నారు. దీని కోసం ఈసీఎల్(ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఇంజినీర్లు రానున్నారు. వీరు ఎన్నికల పోలింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఈవీఎంల వినియోగంపై సవివరంగా తెలియజేయనున్నారు. ఒక్కో ఈవీఎంలో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు ఉంటాయి. ఈ రెండింటిని కలిపి ఈవీఎం అంటారు. 2014 సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలకు వినియోగించిన ఈవీఎంలను కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలకు వినియోగించనున్నట్లు కార్పొరేషన్ మేనేజరు కర్రి సత్యనారాయణ తెలిపారు.

ఎ-ఫారాల అందజేత



కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా తరపున బి-ఫారాలు అందించేందుకు సంబంధించిన పత్రాన్ని(ఎ-ఫారం) ఆ పార్టీ నాయకులు గురువారం అందచేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మేనేజరు కర్రి సత్యనారాయణకు ఈ పత్రాన్ని సమర్పించారు. జిల్లా తెదేపా అధ్యక్షుడు నామన రాంబాబు, తుని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి యనమల కృష్ణుడు, ఎమ్మెల్సీ శివలక్ష్మీకుమారి, డీసీసీబీ అధ్యక్షుడు వరుపుల రాజా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు నగర పాలక సంస్థ కార్యాలయానికి వచ్చి ఈ పత్రాన్ని అందచేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు పేరిట అధిష్టానం జారీచేసిన ఈ పత్రాన్ని నగర పాలక సంస్థ అధికారులకు అందచేశారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధిస్తుందన్నారు. అన్ని వార్డుల్లోనూ తెదేపా తరపున, మిత్రపక్షం భాజపా తరపున బలమైన అభ్యర్థులను నిలుపుతున్నట్లు చెప్పారు.

ముగిసిన నామపత్రాల సందడి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామపత్రాల దాఖలు కార్యక్రమం గురువారంతో ముగిసింది. సోమవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం నాలుగు రోజులపాటు సాగింది. వీటికి శనివారం పరిశీలన (స్క్రూటి) నిర్వహిస్తారు. నగరంలో 48 డివిజన్లకు సంబంధించి 17 కేంద్రాలలో ఈ పత్రాలను స్వీకరించారు. వైకాపా నుంచి అత్యధికంగా 122 నామపత్రాలు దాఖలయ్యాయి. తెదేపా తరపున కూడా అదేస్థాయిలో నమోదయ్యాయి. 112 మంది తెదేపా తరపున నామపత్రాలు సమర్పించారు. తరువాత స్థానంలో స్వతంత్ర అభ్యర్థులు నిలిచారు. 82 మంది స్వతంత్ర అభ్యర్థులుగా నామపత్రాలు దాఖలు చేశారు. అతి తక్కువగా కాంగ్రెస్ తరపున నామపత్రాలు నమోదయ్యాయి. భాజపా తరపున 35, సీపీఐ(ఎం) తరపున ఒకటి, శివసేన 2, బీఎస్పీ తరపున 2 చొప్పున నామపత్రాలు దాఖలయ్యాయి.

పొత్తుతో రెండంకెల సీట్లు ఖాయం

- గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక
- మంత్రి మాణిక్యాలరావు

గాంధీనగర్(కాకినాడ): కాకినాడ నగరపాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్‌డీఏ పొత్తు ధర్మాన్ని అనుసరించి సీట్ల కేటాయింపు ఉంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెదేపా-భాజపా సీట్ల సర్దుబాటు విషయమై తెలుగుదేశం పార్టీ నేతలు కళా వెంకట్రావు, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్పలతో ఇప్పటికే రెండు దఫాలుగా చర్చలు జరిపామన్నారు. ఈ సందర్భంగా గెలుపే లక్ష్యంగా సీట్ల సర్దుబాటుకు అంగీకారం జరిగిందని, రెండంకెల సీట్లను భాజపాకు కేటాయించేందుకు అంగీకరించారన్నారు. మరోమారు చర్చలు జరిపి శుక్రవారం వార్డుల కేటాయింపుపై స్పష్టత తీసుకువస్తామన్నారు. ఎన్నికల నామపత్రాల గడువు గురువారంతో ముగియనున్న నేపథ్యంలో నగరంలోని 26 వార్డుల్లో భాజపాకు చెందిన అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేస్తారన్నారు. సీట్ల సర్దుబాటు అనంతరం మిత్రధర్మాన్ని అనుసరించి సర్దుబాటైన వార్డుల మినహా మిగిలిన వార్డుల్లో తమపార్టీ అభ్యర్థులు విత్‌డ్రా చేసుకుని ఇరు పార్టీలు నిలిపిన అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేస్తారన్నారు. ఈ ఎన్నికల్లో తెదేపా-భాజపా మిత్రపక్షం మంచి మెజార్టీతో విజయం సాధించి తీరుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కాకినాడను ఆకర్షణీయ నగరంగా ప్రకటించి రూ.వందలకోట్ల నిధులను అభివృద్ధికి కేటాయిస్తోందని, అదే తమను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాపు సామాజిక వర్గానికే మేయర్ పదవికి తమ మద్దతు ఉంటుందన్నారు. సమావేశంలో భాజపా ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, ఆకుల సత్యనారాయణ, పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి పూడి తిరుపతిరావు, జిల్లా అధ్యక్షుడు వై. మాలకొండయ్య, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యార్లగడ్డ రాంకుమార్, సూర్యనారాయణరాజు, పెండేం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మంత్రి మాణిక్యాలరావు తదితరులు

కొన్ని డివిజన్లలోనే కాంగ్రెస్ పోటీ

- 17 మంది అభ్యర్థులు మాత్రమే నామినేషన్
- డీసీసీ అధ్యక్షుడు నానాజీ

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ కొన్ని డివిజన్లకే పరిమితమయ్యింది. మొత్తం 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతుండగా కనీసంగా 35 చోట్ల పోటీ చేస్తామని బుధవారం ప్రకటించారు. నామినేషన్లకు ఆఖరి రోజైన గురువారం కాంగ్రెస్ పార్టీ నుంచి 17 మంది అభ్యర్థులు మాత్రమే 17 డివిజన్లలో పోటీకి నిలిచారు. పార్టీకి బలమైన క్యాడర్ ఉన్న డివిజన్లలోనే తమ అభ్యర్థులను నిలిపినట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 1, 2, 9, 11, 13, 22, 23, 24, 31, 32, 35, 38, 39, 46, 47, 50 డివిజన్ల నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేశారు. దీంతో గురువారం సాయంత్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నామినేషన్లు వేసిన అభ్యర్థులతో పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అభ్యర్థులతో ఆయన చర్చించారు. నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఆఖరి వరకూ పోరాడతామన్నారు. కౌన్సిల్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు కొలువు తీరటానికి కృషి చేస్తామన్నారు. విభజన తరవాత కాంగ్రెస్ పార్టీ క్యాడర్ దూరమయ్యిందని, దీంతో అన్ని చోట్లా అభ్యర్థులను పోటీలో నిలపలేకపోయామన్నారు. కొన్ని డివిజన్లలో నామినేషన్లు వేయటానికి వెళ్లినా సమయం మించిపోయిందని వెనక్కి పంపారని నానాజీ ఆరోపించారు. 8, 19 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు స్వీకరించలేదన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులతో కాంగ్రెస్ ముందుకు వెళుతుందని చెప్పారు. ఈనెల 12న కాంగ్రెస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేస్తామని చెప్పారు. ఈనెల 15న జిల్లా కాంగ్రెస్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ఇక్కడ డివిజన్ ఇన్‌ఛార్జిలను నియమించనున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుంచి పూర్తిస్థాయిలో ప్రచారంలోకి దిగుతామన్నారు. కేంద్ర మాజీ మంత్రులు జేడీ శీలం, పళ్లంరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయితో చేపట్టనున్నట్లు తెలిపారు. విజయావకాశాలు ఉన్న డివిజన్లపై పూర్తిస్థాయిలో దృష్టిసారిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీసీసీ బీసీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు, బోనం భాస్కర్, ఆకుల వెంకటరమణ, తూము కృష్ణచైతన్య, బొల్లంరెడ్డి రవిరాజా, అబ్దుల్ , మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో సమావేశమైన పంతం నానాజీ

డయల్ యువర్ ఎస్పీకి 18 ఫిర్యాదులు


ఫోనులో సమస్యలను స్వీకరిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని ఎస్పీ విశాల్ గున్ని ప్రారంభించారు. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఫోను ద్వారా తమ సమస్యలను ఎస్పీకి విన్నవించారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 18 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వృద్ధులు, వృద్ధులు, అనారోగ్యవంతులు తమ సమస్యలు విన్నవించేందుకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం అనుకూలమన్నారు. ఫోనులో ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ అధికారికి పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రతి గురువారం నిర్వహించనున్న డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కర్ర అనుకొని విద్యుత్తు తీగను పట్టి..

చేపల చెరువులో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి


మృతిచెందిన బత్తుల సత్యనారాయణ

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం కరకుదురు గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ (46) విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందాడని పెదపూడి ఎస్సై కిశోర్‌బాబు తెలిపారు. కరకుదురు గ్రామానికి చెందిన బత్తుల సత్యనారాయణ అచ్యుతాపురం గ్రామానికి చెందిన గంగాధర్ చేపల చెరువుల వద్ద పనిచేస్తున్నాడు. రోజూ మాదిరిగానే గురువారం పనికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో పనిచేస్తూ స్థానికంగా ఉన్న వ్యక్తితో మాట్లాడుతూ పక్కనే ఉన్న విద్యుత్తు తీగలను ఏమరుపాటుగా కర్ర అనుకుని పట్టుకున్నాడు. విద్యుత్తు తీగలకు విద్యుత్తు సరఫరా జరగడంతో విద్యుదాఘాతానికి గురై కింద పడిపోయాడు. వెంటనే తనతో పనిచేస్తున్న ఆరుగురు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రికి వెళ్లేసరికే మృతిచెందాడని డాక్టరు నిర్ధారించారన్నారు. ఆయన కుమారుడు బి.శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

గృహిణి ఆత్మహత్య


మృతురాలు శిరీష

కూనవరం: అత్తవారింటి వేధింపులు భరించలేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన కూనవరం మండలం పోలిపాకలో గురువారం జరిగింది. ఎస్సై బి.అజయ్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రవితో ఎటపాక మండలం గన్నవరానికి చెందిన మోరంపల్లి చుక్కయ్య కూతురు శిరీష(23)కు 2013లో పెళ్లి జరిగింది. ఇటీవల కట్నం కోసం వేధింపులు ఎక్కువ కావడంతో శిరీష గురువారం ఉదయం పురుగులు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి చుక్కయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


హత్యకు సంబంధించి వివరాలు సేకరిస్తున్న చింతూరు పీఓ చినబాబు

విచారణ ప్రారంభం

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో బుధవారం జరిగిన హత్యకు సంబంధించి గురువారం చింతూరు పీఓ ప్రత్యేక విచారణ చేపట్టారు. ఎస్సై నాగరాజు, ఏడుగురాళ్లపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఈశ్వర్‌లతో ఆయన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో హత్యకు సంబంధించిన సమాచారం కోసం ప్రయత్నం చేశారు. సమగ్ర విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. ఏజెన్సీలో మూఢనమ్మకాలపై అవగాహన సదస్సులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తాత్కాలిక తహసీల్దార్ చింతామణి, ఆర్ఐ సత్యనారాయణమూర్తి, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల ఆశలు రేకెత్తించింది ముఖ్యమంత్రే

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కులాల కుంపటి రాజేసింది ముఖ్యమంత్రి చంద్రబాబేనని, దానిని పరిష్కరించాల్సింది కూడా ముఖ్యమంత్రేనని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పేర్కొన్నారు. గురువారం ఐకాస నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ జులై 26 నుంచి తాము పాదయాత్ర చేపడితే బందెలదొడ్డిలో పశువులను పెట్టినట్లు మమ్మల్ని ఉంచి గేటువద్ద కాపలాగా ఐపీఎస్ స్థాయి అధికారులను ఉంచడం దారుణమన్నారు. ఎక్కడాలేని నిబంధనలు తెచ్చిపెడుతూ అంతర్జాతీయ తీవ్రవాదులుగా అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ముద్రగడ విమర్శించారు. తెలంగాణాలో చంద్రబాబు పాదయాత్రకు అనుమతి ఇవ్వకపోతే మంద కృష్ణమాదిగ సహాయంతో 400 మందిని కాపలాగా పెట్టుకుని పాదయాత్ర చేయలేదా అంటూ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి తరచూ ముద్రగడ వెంట ఎవరూ లేరని చెప్పిస్తున్నారని, అటువంటప్పుడు పాదయాత్రను అడ్డుకోవడానికి అన్నివేల మంది పోలీసులను పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. పాదయాత్ర చేయలేకపోతే తన ఉద్యమాన్ని ఆపేస్తానని, పాదయాత్ర పూర్తి చేస్తే చంద్రబాబు ముఖ్యమంత్రి పదవిని వదిలేస్తారా అంటూ సవాల్ చేశారు. నా తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న సమయం నుంచి ప్రత్యక్ష రాజకీయాలను 60 ఏళ్లుగా చూస్తున్నానని, ఇంతటి దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదని విమర్శించారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రతి ఒక్కరూ ఉద్యమంలో పాల్గొనేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాస నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, నాల్లా విష్ణుమూర్తి, కల్వకొలను తాతాజీ, తోట రాజీవ్, గుండా వెంకటరమణ, గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం

తుంపర సేద్యానికి.. నివేదిక సేకరణ

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో 26 ఎత్తిపోతల పథకాల ద్వారా 3,475 ఎకరాల ఆయకట్టు గుర్తించడం జరిగిందని దీనిలో మొదట 19 ఎత్తిపోతల పథకాలకు గాను 2,463ఎకరాల్లో బిందు, తుంపర్ల సేద్యపరికరాలు అమర్చేందుకు నాలుగు కంపెనీల ద్వారా పూర్తిస్థాయి సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందించినట్లు ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఆయా కంపెనీల ప్రతినిధులు, సర్వేలో పాల్గొన్న వీఆర్వోలు, ఉద్యాన, వ్యవసాయశాఖ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ ఎత్తిపోతల పథకాల కింద గిరిజన రైతాంగాన్ని అన్ని విధాలుగా ప్రోత్సహించి సాగునీటి వినియోగాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. వివిధ కంపెనీల ద్వారా బిందు, తుంపర్ల సేద్యపరికరాలు అమర్చేందుకు అనువుగా సాగు భూములు ఉన్నదీ లేనిదీ సమగ్ర ప్రాజెక్టు నివేదికలు రూపొందించాలనీ, ఈ సర్వేను ఈ నెల 23నాటికి పూర్తిచేసే నిధుల విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఏజెన్సీలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పోఎస్‌డీలు వెంకటేశ్వరరావు, రమేష్, ఏపీఎంఐపీ పథక సంచాలకులు టి.వి సుబ్బారావు, పీహెచ్‌వో శ్రీనివాసులు, వ్యవసాయశాఖ ఏడీ శ్రీనివాస రెడ్డి, వీఆర్వోలు, ఉద్యాన, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు తెలుసుకుంటున్న ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, అధికారులు

గుడా నూతన సాఫ్ట్‌వేర్ సిద్ధం

❑ అక్రమ కట్టడాలకు, లేఅవుట్లకు చెక్ ❑ మున్సిపాల్టీలకు వర్తించే జీవోనే ఇక పంచాయతీలకు వర్తింపు

పెద్దాపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇల్లు కట్టాలంటే గతంలో ఎలాంటి అనుమతి తీసుకునేవారు కాదు.. అలాగే లేఅవుట్ వేయాలన్నా అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అనుమతి తీసుకోకుండానే వేసేవారు. ఇకపై ఇలాంటి వాటికి చెక్ పడనుంది. కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీలతో పాటు గ్రామ పంచాయతీలు కూడా గుడా పరిధిలోకి చేరడంతో నిబంధనలు పూర్తిగా మారనున్నాయి. ఏ మాత్రం అనుమతి లేకుండా నిర్మాణాలు చేసినా, లేఅవుట్లు వేసినా సంబంధిత గ్రామ కార్యదర్శిని సస్పెండ్ చేయడంతోపాటు అతనిపై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకోనుంది. అలాగే అనుమతి లేని స్థలాల్లో ప్లాన్లు గీస్తే లైసెన్స్ సర్వేయర్లను బ్లాక్ లిస్టులో ఉంచుతారు. ఇవన్నీ అమలు చేయడానికి గుడా ఆధ్వర్యంలో నూతన సాఫ్ట్‌వేర్‌ను రూపకల్పన చేశారు. మరో వారం రోజుల్లో ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ప్లాన్ల ఆమోదం ఇవ్వడానికి చూస్తున్నారు. ఇందుకు సంబంధించి లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఇంజినీర్లు, స్ట్రక్చరల్ ఇంజినీర్లకు లైసెన్సులు మంజూరు చేశారు.

పంచాయతీల్లో ప్లాన్లు దాఖలు చేయాలంటే

- మున్సిపాల్టీలో, పంచాయతీలో ప్లాన్లు గీయడానికి ఎవరైతే అనుమతి తీసుకున్నారో వారు గ్రామానికి వెళ్లి స్థలాన్ని పరిశీలించాలి. అది గ్రామ కంఠమా, ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి, అక్రమ లేఅవుట్‌లో స్థలమా, కమర్షియల్, రెసిడెన్షియల్, ఇండస్ట్రీయల్‌దా అని పరిశీలించాలి. దీంతోపాటు స్థలానికి ఎన్నివైపుల రహదారులు ఉంటే వాటి కొలతలు తీసుకోవాలి.

గుడా పరిధిలోకి స్థల విస్తీర్ణం

- స్థల విస్తీర్ణం 300 చదరపు మీటర్లు దాటితే గుడా పరిధిలోకి వస్తుంది.
- 300 చదరపు మీటర్లు లోపు ఉంటే పంచాయతీ పరిధిలోకి వస్తుంది.
- భవనం నిర్మించే స్థలం చుట్టూ ఉన్న ఇతరుల పేర్లు ప్లాన్‌లో చూపాలి.
- లైసెన్స్ సర్వేయర్లు ప్లాన్ గీసిన తర్వాత లాగిన్ ద్వారా గ్రామ కార్యదర్శి అనుమతించడానికి అవకాశం ఉన్న భవన నిర్మాణానికే దరఖాస్తుతో దాఖలు చేయాలి.
- 300 చదరపు మీటర్లలోపు విస్తీర్ణం ఉన్న స్థలంలో నిర్మాణం చేపట్టే నివాస భవనం ఎత్తు 10 మీటర్లు మించకుండా (4 యూనిట్లు మించకుండా) మాత్రమే దరఖాస్తు చేయాలి.
- జీవో ఎంఎస్ నెంబరు. 119/తేదీ 28.03.2017 ప్రకారం పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ జారీచేసిన ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణాల నిబంధనల ప్రకారం మాత్రమే తయారు చేయాలి.

ఈ వివరాలు తప్పని సరి

- దరఖాస్తుదారుని ఆధార్ నెంబరు
- పూర్తి పేరు
- తండ్రి పేరు
- దరఖాస్తుదారుడు ఆడ/మగ
- మొబైల్ నెంబరు
- ఈ-మెయిల్
- అర్జీదారుని అడ్రసు

ప్రతిపాదిత స్థలం వివరాలు

- లే-అవుట్ స్థలమైతే ప్లాట్ నంబరు
- లేఅవుట్ నెంబరు,
- సర్వే నెంబరు,
- డోరు నెంబరు.
- వీధి పేరు
- ఆ ప్రాంతం పేరు.
- జిల్లా, డివిజన్, మండలం, గ్రామ పంచాయతీ పేరు
- స్థలం స్వభావం

దస్తావేజుల వివరాలు

- దస్తావేజుల ప్రకారం స్థల వైశాల్యం
- ప్లాన్ల ప్రకారం స్థల వైశాల్యం (చ.మీ)
- వినియోగించని స్థల వైశాల్యం
- ఇందుకు గుంతల వివరాలు
- దస్తావేజుల నెంబరు, సంవత్సరం, తేదీ, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు
- దస్తావేజులు అమ్మిన వ్యక్తి, కొన్నవ్యక్తి, ప్లాట్ నెంబరు, స్థల విస్తీర్ణం (చ.మీ)

రత్నగిరిపై సహజ ప్రకృతి వైద్యాలయాన్ని అభివృద్ధి చేస్తాం

దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ

అన్నవరం, న్యూస్‌టుడే : దేవస్థానం ఆధ్వర్యంలో రత్నగిరిపై నిర్వహిస్తున్న సహజ ప్రకృతి వైద్యాలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ తెలిపారు. సింహాచలం దేవస్థానంలో రూ. 8 కోట్ల వ్యయంతో మెట్ల మార్గం ఆధునికీకరణ పనులపై పరిశీలనకు వెళ్తూ ఆమె ముందుగా చెందుర్తిలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్నవరం వచ్చి కొండ దిగువున తొలి పావంచాల వద్ద స్వామివారికి టెంకాయ కొట్టి పూజలాచరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఇన్‌ఛార్జి ఈవో ఈరంకి జగన్నాథరావులతో పలు విషయాలపై చర్చించారు. ముఖ్యంగా మహిళలుసైతం రాత్రి వేళల్లో బస చేసి చికిత్స పొందేలా ఉన్న సహజ ఆసుపత్రి అన్నవరంలోనే ఉందని, దీనిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నామన్నారు. ప్రారంభంలో ఎంతో మెరుగైన సేవలందించేవారని, ఆ తర్వాత పలు కారణాలతో నిర్వహణపై శ్రద్ధచూపకపోవడంతో ప్రస్తుత పరిస్థితి నెలకొందన్నారు. పెట్రోలు బంకు ఏర్పాటు, ఇతర విషయాలపై ఛైర్మన్, ఇన్‌ఛార్జి ఈవోలతో చర్చించిన ఆమె ఈ నెలాఖరులో అన్నవరం వచ్చి అభివృద్ధి పనులపై సమీక్షిస్తామన్నారు. రాజమహేంద్రవరం ఏసీ రమేష్‌బాబు, దేవస్థానం అధికారులు నూకరత్నం, ప్రసాద్, రామకృష్ణ, రాంబాబు, జల్లూరి సత్యనారాయణ, గొల్లు సత్యనారాయణ, వర్మ తదితరులు పాల్గొన్నారు.



చెందుర్తి గోశాలలో పరిశీలిస్తున్న దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ

ధర్మప్రచారంలో భాగంగానే గోశాలలు

చెందుర్తి (గొల్లప్రోలు): గోసంరక్షణ అనేది ధర్మ ప్రచారంలో భాగమని, అందుకే దేవాలయాల పరిధిలో గోసంరక్షణ శాలలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ తెలిపారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామ శివారున అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గోసంరక్షణ శాలను కమిషనర్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ... కాకినాడ జంతుహింస నివారణ సంఘం నుంచి పశువులను తీసుకొచ్చి ఇక్కడ పోషిస్తున్నాం. అనారోగ్యంతో ఉన్న పశువులు ప్రస్తుతం కోలుకున్నట్లు తెలిపారు. ఇక్కడ సౌకర్యాలు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తూ అధికారులు, సిబ్బందిని అభినందించారు. గోసంరక్షణశాలలో ఉపాధి పథకం అధికారులను సంప్రదించి వర్మీకంపోస్ట్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. చెందుర్తి గోశాలలో 129 పశువులు ఉన్నట్లు అధికారులు కమిషనర్‌కు తెలిపారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం ఛైర్మన్ ఐవి రోహిత్, ఇన్‌ఛార్జి ఈవో ఈరంకి జగన్నాథం, దేవాదాయశాఖ కాకినాడ డీసీ రమేష్‌బాబు, ఏఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేదాంతోపన్యాసాలు ప్రారంభం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: శాస్త్రం విధించిన కర్మలను ఆచరించాలని బ్రహ్మశ్రీ కడియాల సీతారామ ఘనాపాఠి అన్నారు. కళాగౌతమి ఆధ్వర్యంలో వేద పరిరక్షణ సమితి పేరుతో ప్రతి ఏటా నిర్వహించే వేదసభలో భాగంగా 3 రోజుల పాటు జరిగే వేదాంతోపన్యాసాలు గురువారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ప్రకాశంనగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో తొలిరోజు సీతారామ ఘనాపాఠి కర్మతత్వంపై ప్రసంగించారు. శాస్త్రంలో 48 రకాల కర్మలు ఉన్నాయని, ఏకర్మ అయినా స్నానం తర్వాతనే చేయాలని తెలిపారు. ముందుగా నిర్వాహకులు బి.వి.ఎస్.మూర్తి ఆయన్ను సత్కరించి ఆహ్వానం పలికారు. పెరుమాళ్ల రఘునాథ్, శాస్త్రి, పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

రాజమహేంద్రవరం నేరవార్తలు: ప్రేమించిన వ్యక్తి మోసం చేశాడన్న మనస్తాపంతో యువతి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన బొమ్మూరు వెంకటగిరికొండ ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికంగా నివశించే ఆ యువతి ఓ ప్రైవేటు స్కూలులో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. అదే ప్రాంతానికి చెందిన యువకుడు, ఆమె గత 10 ఏళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇటీవల వివాహం చేసుకోమని ఆమె కోరగా అతడు నిరాకరించాడు. దీంతో మనస్తాపం చెందిన ఆమె గురువారం మధ్యాహ్నం పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితికి చేరిన ఆమెను కుటుంబ సభ్యులు 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

24 మందిపై విద్యుత్తు చౌర్యం కేసులు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా విద్యుత్తు శాఖ అధికారులు దాడులు నిర్వహించి 24 మందిపై విద్యుత్తు చౌర్యం కేసులు నమోదు చేశారు. రాజానగరం, పి.గన్నవరం, అనపర్తి, ఏలేశ్వరం మండలాల్లో గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 1,384 సర్వీసులు తనిఖీ చేసి విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న వారితోపాటు విద్యుత్తు అక్రమంగా వినియోగిస్తున్న 61 మందిపై కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో విద్యుత్తు శాఖ అధికారులతోపాటు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో శుక్రవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
మెడికల్	4	చిన్నపిల్లలు	15
చంటిపిల్లల శస్త్రచికిత్స	5	చెవి, ముక్కు, గొంతు	16
ఛాతి, టీబీ	5ఎ	దంత సంబంధ సమస్యలు	17
ఎముకలు	9	నేత్ర సంబంధ సమస్యలు	18
జనరల్ సర్జరీ	10	కేన్సర్	64
సైకియాట్రి	10ఎ	ఫిజియోథెరపి	65
గర్భిణులు	11ఎ	నొప్పి నివారణ చికిత్స	66
స్త్రీ వ్యాధులు	11బి	ఎఆర్‌టీ ప్రసూతి	67
చర్మ, సుఖ వ్యాధులు	14		

జీజీహెచ్‌లో వివిధ వైద్య సేవల మార్గ నిర్దేశానికి పర్యవేక్షణాధికారి భవంతి కింది అంతస్తులో సహాయ విభాగం ఉంది. రోగుల సహాయకులకు నామమాత్రపు ధరతో మధ్యాహ్న భోజన వసతి సుభోజనం పేరిట సర్జికల్ విభాగం వద్ద అందుబాటులో ఉంది. వార్డులు, ఇతర వైద్య సేవలందించే ప్రదేశాలలో అక్కడి సిబ్బంది లంచం కోరడం, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు 98499 03871, 0884-2302003, 0884-2302158, 0884-2302002 నెంబర్లలో సంప్రదించవచ్చు. అమర్‌నాథ్ యాత్రికుల కోసం ఇచ్చే వైద్య ధ్రువీకరణ పత్రాలను సోమవారం నుంచి శనివారం మధ్య కార్యాలయ పనివేళల్లో మంజూరు చేస్తారు.

విశ్వవిద్యాలయ విజ్ఞాన కేంద్రంగా క్లబ్ ఎల్

రాజానగరం, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయ విజ్ఞాన కేంద్రంగా క్లబ్ ఎల్ ను తీర్చిదిద్దాలని దీని ద్వారా విద్యార్థులు విజ్ఞానవంతులై ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎం.ముత్యాలునాయుడు అన్నారు. విశ్వవిద్యాలయంలోని ఇంగ్లిషు విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లాంగ్వేజ్ లిటరేచర్ లెర్నింగ్(క్లబ్ ఎల్)ను ఉపకులపతి ఆచార్య ముత్యాలునాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులందరూ ఆంగ్లభాషపై పట్టు సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్నంత కాలం ఇక్కడ కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థుల సమన్వయంతో ఏర్పాటైన ఈ క్లబ్ విద్యార్థుల ఉన్నతికి ఎంతగానో ఉపయోగపడుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన ఆంగ్ల విభాగాధిపతి ఎన్.సూర్యరాఘవేంద్రను, ఇతర అధ్యాపకులను ఆయన అభినందించారు. క్లబ్ ఎల్ విద్యార్థుల మానసిక వికాసాన్ని మెరుగుపరచడంతోపాటు వారి అభివృద్ధికి తోడ్పడుతుందని ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె.శ్రీరమేష్ అన్నారు. ఈ సందర్భంగా క్లబ్ ఎల్ గోడపత్రికను ఆచార్య ముత్యాలు నాయుడు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. పెర్సిస్, డా.బి.జ్యోతిర్మయి, ఎన్.సజ్నారాజ్, కె.నమ్రత, డా.టి.సత్యనారాయణ, డా.టి.వెంకటేశ్వర్లు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అబ్బురం... ఆహ్లాద భరితం

సినీ గీతాలాపనతో ఆకట్టుకున్న అధికారి

గాంధీనగర్, న్యూస్‌టుడే: మెలోడి మాంత్రికుడు ఇళయరాజా. ఆయన చిత్రాలలో పాటలు ఆలపిస్తూ... మరోవైపు ఆ గీతం నేపథ్య సంగీతాన్ని నోటితో పలికిలిస్తూ అధికారి రజనీకాంత్ అబ్బురపరిచారు. కాకినాడ సూర్యకళా మందిరంలో గురువారం సాయంత్రం ఇళయరాజా సినీ గీతాలాపన కార్యక్రమాన్ని గాయకులు, జలవనరుల శాఖ ఏఈఈ పొట్నూరి రజనీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళయరాజా స్వరపరచిన వివిధ చిత్రాల్లోని గీతాలను ఆయన ఆలపించారు. వంద నిమిషాల్లో 21 ఇళయరాజా సినీగీతాలను నోటితో ప్రీలిడ్, ఇంటర్‌లీడ్ సంగీతాన్ని రిథమ్ ఆధారంగా ఆలపించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రతిభను గుర్తిస్తూ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సు, వండర్ బుక్ ఆఫ్ రికార్డులను ఆయా ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో గంగాధరం కళాభవన్ మ్యూజిక్ ఆర్టిస్టు సంక్షేమ సంఘ సభ్యులు, అధ్యక్షుడు జె.తిరుమలరావు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి రామారావు, అధిక సంఖ్యలో సంగీతాభిమానులు పాల్గొన్నారు.



ఇళయరాజా సినీ గీతాలను ఆలపిస్తున్న రజనీకాంత్

నేడు పాదగయలో వరలక్ష్మీ వ్రతం

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం పాదగయ క్షేత్రంలో శుక్రవారం జరిగే వరలక్ష్మీ వ్రతానికి సంబంధించి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ తెలిపారు. శ్రావణ శుక్రవారం జరిగే వ్రతానికి హాజరయ్యే భక్తులకు టికెట్లను గురువారం ఎమ్మెల్యే, పాదగయ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్, ఈవో చందక దారబాబులు అందజేశారు. ఉదయం 5.30 గంటలకు, అనంతరం 8గంటలకు, మూడోవిడత 10.30గంటలకు సామూహిక వ్రతం జరుగుతుందన్నారు. ఒక్కో బ్యాచ్‌లో 700 మంది వంతున 2100మందికి అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ పూజలకు సంబంధించి టికెట్లు తీసుకునేందుకు భక్తులు ఉదయం 10గంటల నుంచే ఆలయానికి చేరుకున్నారు. మధ్యాహ్నం 2గంటలకు టికెట్లు పంపిణీ ప్రారంభించగా ఆరగంటలోనే పూర్తయ్యాయి. అయితే ఉదయం నుంచి క్యూలైన్లో నిలుచున్నా టికెట్లు అందలేదంటూ పలువురు మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కృషి

సర్పవరంజంక్షన్, న్యూస్‌టుడే: బ్రాహ్మణుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు, దీని ద్వారా ఎంతోమంది పేద బ్రాహ్మణ కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని జిల్లా ప్రధాన సమన్వయకర్త పొనుగుపాటి సోమసుందరం తెలిపారు. తెదేపా ఆధ్వర్యంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటనను బలోపేతం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం రాజు ఈనెల 15న కాకినాడకు రానున్నట్లు, ఆరోజు తిమ్మాపురంలో జరిగే జిల్లా సమావేశానికి హాజరవుతారని చెప్పారు. గురువారం కాకినాడ గ్రామీణం తిమ్మాపురం గ్రామంలో జరిగిన సమావేశంలో బ్రాహ్మణ సంఘటన నియోజక వర్గాల నూతన కోఆర్డినేటర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్గనైజేషన్ కో ఆర్డినేటర్‌గా చామర్తి సత్యనారాయణమూర్తి, పిఠాపురం కో ఆర్డినేటర్‌గా కె.శివరామకృష్ణ, కాకినాడ అర్బన్‌కు పి.సత్యనారాయణమూర్తి, కాకినాడ గ్రామీణానికి వి.శ్రీనివాస్, పెద్దాపురానికి కె.సాయిరాంశర్మ, రామచంద్రపురానికి ఎంఆర్‌కె దామోదర్, పత్తిపాడుకు ఎ.రామనీల హనుమంతు ప్రసాద్, తుని సమన్వయకర్తగా డి.జగన్నాథం, తాళ్లరేవు సమన్వయకర్తగా ఎ.సత్యనారాయణలను ఎంపిక చేసినట్లు తెలిపారు.



జిల్లా కమిటీ సభ్యులతో పొనుగుపాటి సోమసుందరం

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

ప్రతిభ



★ స్వామి వివేకానందుడు 'అన్ని జాతుల్లో ఉన్న పేదలే నేను విశ్వసించే ఏకైక దైవం' అని పేర్కొన్నారు.

★ 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద హిందూ మత గొప్పతనం గురించి ప్రసంగించారు.

'సతి' విధానాన్ని రద్దు చేసింది ఎవరు..?



- రచయిత

బి. నాగరాజు

అసిస్టెంట్ ప్రొఫెసర్

సాంఘిక, మత సంస్కరణలు ఉద్యమాలు

1. 1828 లో బ్రహ్మసమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) దయానంద సరస్వతి
2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్
4) రాజా రామమోహన్‌రాయ్

2. బ్రహ్మ సమాజానికి కార్యదర్శిగా పని చేసిన వ్యక్తి ఎవరు?
1) కేశవ చంద్రసేన్ 2) రామచంద్ర విద్యావాగీష్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) తారాచంద్

3. రాజా రామమోహన్‌రాయ్ కృషి ఫలితంగా 1829 లో సతి విధానాన్ని రద్దు చేసింది ఎవరు?
1) విలియం జోన్స్ 2) విలియం స్లీమెన్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ డల్హౌసీ

4. రాయ్ జీవిత కథను రాసింది ఎవరు?
1) సోఫియా డాబ్సన్ కోలెట్ 2) విలియం డిగ్బీ
3) హెన్రీ డెరీజియో 4) తారాచంద్

5. బ్రహ్మధర్మం అనే గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) ద్వారకానాథ్ ఠాగూర్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

6. 1872 లో స్వదేశస్థుల వివాహ చట్టం రావడానికి కృషి చేసిన భారతీయుడు ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) కేశవ చంద్రసేన్
3) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
4) రామచంద్ర విద్యావాగీష్

7. భారతదేశంలో తొలి కార్మిక పత్రిక 'శ్రమజీవి'ని ఎవరు స్థాపించారు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) ఆత్మారాం పాండురంగ
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

8. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ కృషి ఫలితంగా చేసిన చట్టం?
1) సతి రద్దు చట్టం
2) బాల్య వివాహాల నిషేధ చట్టం
3) నరబలి రద్దు చట్టం
4) వితంతు పునర్వివాహ చట్టం

9. భారతదేశంలో తొలి వితంతు పునర్వివాహం 1856 లో ఏ నగరంలో జరిగింది?
1) రాజమండ్రి 2) కాకినాడ 3) కలకత్తా 4) బొంబాయి

10. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీని స్థాపించింది ఎవరు?
1) ఆత్మారాం పాండురంగ 2) ఎం.జి. రనడే
3) ఆర్.జి. భండార్కర్ 4) పండిత రమాబాయి

11. 1873 లో సాధారణ ధర్మసభను స్థాపించింది ఎవరు?
1) ఆనందమోహన్ బోస్ 2) కేశవ చంద్రసేన్
3) బాబూ శశిపాద బెనర్జీ 4) శివనాథశాస్త్రి

12. సులభ్ సమాచార్ పత్రికను నడిపింది ఎవరు?
1) బాబూ శశిపాద బెనర్జీ 2) కేశవ చంద్రసేన్
3) దేవేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

13. వితంతు వివేకం, బెంగాల్ చరిత్ర లాంటి గ్రంథాలను రచించింది ఎవరు?
1) ఈశ్వరచంద్ర విద్యాసాగర్
2) రాజా రామమోహన్‌రాయ్
3) కేశవ చంద్రసేన్ 4) శశిపాద బెనర్జీ

14. దేవదాసీ వ్యవస్థ నిర్మూలనకు కృషి చేసింది ఎవరు?
1) కేశవ చంద్రసేన్
2) రఘుపతి వెంకటరత్నం నాయుడు
3) కందుకూరి వీరేశలింగం 4) సత్యమూర్తి

15. బొంబాయిలో 'శారదాసదన్'ను స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే
2) పండిత రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) ఉన్నవ లక్ష్మీబాయమ్మ

16. 'లోకహితవాది'గా పేరొందిన వ్యక్తి ఎవరు?
1) రఘుపతి వెంకటరత్నం 2) రఘుపతి వెంకయ్య
3) కందుకూరి వీరేశలింగం
4) గోపాల్ హరిదేశ్‌ముఖ్

మీ అభిప్రాయాలు పంపాల్సిన ఈమెయిల్ ఐడీ

pratibhadesk@eenadu.net

17. కిందివారిలో విభిన్నమైన వారిని గుర్తించండి.
1) డి.కె. కార్వే 2) ఆత్మారాం పాండురంగ
3) ఎం.జి. రనడే 4) ఆర్.జి. భండార్కర్

18. 'వేదాలకు మరలండి' అనే నినాదాన్ని ఇచ్చినవారు?
1) స్వామి వివేకానంద 2) స్వామి విరజానంద
3) స్వామి దయానంద 4) రాజా రామమోహన్‌రాయ్

19. దయానంద సరస్వతికి సంబంధించి సరికానిది ఏది?
1) సత్యార్థ ప్రకాశిక గ్రంథాన్ని రచించారు
2) సాంఘిక శుద్ధి ఉద్యమాన్ని నడిపారు
3) బోధనలు హిందీలో, రచనలు సంస్కృతంలో సాగాయి
4) అన్నీ సరైనవే

20. ఆర్య సమాజ గురుకులశాఖ ప్రధాన కేంద్రం ఏది?
1) కేధారినాథ్ 2) హరిద్వార్
3) లాహోర్ 4) గంగోత్రి

21. దయానందుడి అనంతరం ఆర్య సమాజాన్ని నడిపింది, నాయకత్వం వహించింది ఎవరు?
1) లాలా లజపతిరాయ్ 2) లాలా హంసరాజ్
3) స్వామి విరజానంద 4) స్వామి శ్రద్ధానంద

22. 'పురోహితులు మహా అపవిత్రులు, పండితులు పురోహితుల కన్నా భ్రష్టులు, అజ్ఞానులు' అన్నదెవరు?
1) స్వామి శ్రద్ధానంద 2) లాలా లజపతిరాయ్
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎం.జి. రనడే

23. దయానంద్ ఆంగ్లో వైదిక కళాశాలను ఎక్కడ స్థాపించారు?
1) హరిద్వార్ 2) లాహోర్
3) పెషావర్ 4) అడయార్

24. 'నదులన్నీ సముద్రంలో కలిసినట్లే, మతాలన్నీ భగవంతుడిలో విలీనమవుతాయి' అన్నదెవరు?
1) స్వామి దయానంద 2) స్వామి వివేకానంద
3) రామకృష్ణ పరమహంస 4) అనిబిసెంట్

25. 'ప్రబుద్ధ భారత్' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించింది ఎవరు?
1) స్వామి వివేకానంద 2) రామకృష్ణ పరమహంస
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కేశవ చంద్రసేన్

26. 1878 లో సాధారణ బ్రహ్మ సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) శివనాథశాస్త్రి 2) ఆనంద్‌మోహన్ బోస్
3) 1, 2 4) ఎవరూ కాదు

27. 1875 లో అమెరికాలోని ఏ నగరంలో దివ్యజ్ఞాన సమాజాన్ని స్థాపించారు?
1) శాన్‌ఫ్రాన్సిస్కో 2) వాషింగ్టన్
3) న్యూయార్క్ 4) మిసిసిపి

28. అలీఘర్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్
2) నవాబ్ అబ్దుల్ లతీఫ్
3) ధర్మ్‌నిజామి 4) షరియతుల్లా

29. 'సుందర భారత వధువుకు హిందువులు, ముస్లింలు రెండు కన్నుల లాంటి వారు' అన్నదెవరు?
1) జిన్నా 2) సయ్యద్ అహ్మద్‌ఖాన్
3) మహ్మద్ ఇక్బాల్ 4) మౌలానా అబ్దుల్ కలాం

30. నామ్‌ధారీ ఉద్యమానికి నాయకుడు ఎవరు?
1) భాయి దయాల్‌సింగ్ 2) భాయి దర్బార్‌సింగ్
3) భాయి రాంసింగ్ 4) భాయి సుందర్‌సింగ్

31. ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించిందెవరు?
1) పి. త్యాగరాయ చెట్టి 2) జ్యోతిరావు పూలే
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

32. 'ఒకే మతం, ఒకే కులం, ఒకే దైవం' అనే విధానాన్ని ప్రచారం చేసింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) స్వామి దయానంద సరస్వతి
3) స్వామి వివేకానంద 4) ఎవరూ కాదు

33. 1924 లో వైకోం సత్యాగ్రహాన్ని నిర్వహించింది?
1) అంబేడ్కర్ 2) జ్యోతిరావు పూలే
3) నారాయణగురు
4) పెరియార్ రామస్వామి నాయకర్

34. 'గులాంగిరి' గ్రంథాన్ని రచించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) బి.ఆర్. అంబేడ్కర్
3) భాగ్యరెడ్డి వర్మ 4) ఓంప్రకాశ్ వాల్మీకి

35. 1848 లో తొలి బాలికా పాఠశాలను ఎక్కడ ప్రారంభించారు?
1) రాజమండ్రి 2) ధవళేశ్వరం
3) బొంబాయి 4) పుణె

36. 'తహరీఖ్ ఉల్ అబ్లాక్' అనే పత్రికను ఎవరు నిర్వహించారు?
1) నవాబ్ అబ్దుల్ లతీఫ్ 2) థియోడర్ బెక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) సయ్యద్ అహ్మద్‌ఖాన్

37. 'నేను సోషలిస్ట్'ని అని ప్రకటించుకున్న తొలి భారతీయుడు ఎవరు?
1) ఎం.ఎన్. రాయ్ 2) జయప్రకాశ్ నారాయణ్
3) స్వామి వివేకానంద 4) సుభాష్ చంద్రబోస్

38. రహస్య సిద్ధాంతం అనే గ్రంథాన్ని రచించింది?
1) అనిబిసెంట్ 2) జిడ్డు కృష్ణమూర్తి
3) జి.ఎస్. అరుండేల్ 4) మేడం బ్లావెట్‌స్కీ

39. వేద సమాజాన్ని దక్షిణ భారత బ్రహ్మ సమాజంగా రూపొందించింది ఎవరు?
1) మన్నవ బుచ్చయ్య పంతులు
2) కందుకూరి వీరేశలింగం
3) శ్రీధరనాయుడు 4) దేశిరాజు పెదబాపయ్య

40. అకాళీదళ్‌ను ఎప్పుడు స్థాపించారు?
1) 1910 2) 1920 3) 1924 4) 1930

41. సమాధులు, స్మశానాలను ధ్వంసం చేస్తూ, కసాయి వారిని హత్య చేసిన సిక్కు ఉద్యమం ఏది?
1) నామ్‌ధారీ 2) నిరంకారీ 3) కూకా 4) అకాళీదళ్

42. 1888 లో బొంబాయిలో మహాత్మ బిరుదుతో సత్కారం అందుకున్న వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) జ్యోతిరావు పూలే
3) గోపాల్ హరిదేశ్‌ముఖ్ 4) ఎవరూ కాదు

43. 'కుడి అరశు' అనే వారపత్రికను నడిపింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) రామస్వామి నాయకర్
3) నారాయణ గురు 4) అంబేడ్కర్

44. 1901 లో కొరేగావ్ రైల్వేస్టేషన్‌లో కులవివక్ష ఎదుర్కొన్న వ్యక్తి ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) భాగ్యరెడ్డి వర్మ

45. 'జుతాన్' అనే పేరుతో ఆత్మకథను రాసుకున్నది ఎవరు?
1) అంబేడ్కర్ 2) ఓంప్రకాశ్ వాల్మీకి
3) జ్యోతిరావు పూలే 4) రామస్వామి నాయకర్

46. 1944 లో ద్రవిడ కజగం (DK) పార్టీని స్థాపించింది?
1) రామస్వామి నాయకర్ 2) అన్నాదురై
3) కరుణానిధి 4) పి. త్యాగరాయ చెట్టి

47. కులప్రసక్తి లేని దేవాలయాలను నిర్మించింది ఎవరు?
1) రామస్వామి నాయకర్ 2) రామానుజాచార్యులు
3) రామానందుడు 4) నారాయణ గురు

48. 'శ్రామిక కులాలైన శూద్రులు, అంటరాని కులాలైన అతి శూద్రులు కలిసి పోరాడితేనే కుల వివక్ష పోతుంది' అన్నదెవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) బాతుల వెంకట్రావ్

49. 1873 లో సత్యశోధక సమాజాన్ని స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) అంబేడ్కర్
3) ఓంప్రకాశ్ వాల్మీకి 4) నారాయణ గురు

50. 1903 లో 'నారాయణ ధర్మ పరిపాలనా యోగం' సంస్థను స్థాపించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్
4) స్వామి దయానంద సరస్వతి

51. ఎగువ కులంలో సంస్కరణోద్యమాన్ని ప్రారంభించింది ఎవరు?
1) జ్యోతిరావు పూలే 2) నారాయణ గురు
3) రామస్వామి నాయకర్ 4) అంబేడ్కర్

52. ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించింది ఎవరు?
1) అంబేడ్కర్ 2) సుభాష్ చంద్రబోస్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) లార్డ్ అట్లీ

53. రాజా రామమోహన్‌రాయ్ మరణానంతరం ఎవరి ఆర్థిక సహకారంతో బ్రహ్మ సమాజాన్ని నిర్వహించారు?
1) దేవేంద్రనాథ్ ఠాగూర్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) రామచంద్ర విద్యావాగీష్ 4) ద్వారకనాథ్ ఠాగూర్

54. 1929 నాటి శారదా చట్టం ప్రకారం బాలికలు, బాలుర వివాహ వయసెంత?
1) 12, 14 2) 14, 16 3) 18, 21 4) 10, 12

55. పాట్నా, కలకత్తాల్లో ముస్లిం పాఠశాలలు (మదర్సాలు) స్థాపించింది ఎవరు?
1) సావిత్రిబాయి పూలే 2) రమాబాయి సరస్వతి
3) తారాబాయి షిండే 4) రోకియా సఖావత్

56. యంగ్ బెంగాల్ ఉద్యమాన్ని నిర్వహించింది ఎవరు?
1) హెన్రీ డెరీజియో 2) రాజా రామమోహన్‌రాయ్
3) డేవిడ్ హేర్ 4) అలెగ్జాండర్ డఫ్

57. కింది అంశాలను జతపరచండి.
i) సంవాద కౌముది a) కేశవ చంద్రసేన్
ii) సులభ్ సమాచార్ b) రాజా రామమోహన్‌రాయ్
iii) తత్వబోధిని c) రఘుపతి వెంకటరత్నం
iv) బ్రహ్మ ప్రకాశిక d) దేవేంద్రనాథ్ ఠాగూర్
1) i-a, ii-b, iii-c, iv-d 2) i-b, ii-a, iii-d, iv-c
3) i-d, ii-c, iii-b, iv-a 4) i-c, ii-d, iii-a, iv-b

58. సంగత్‌సభ (సంగీత సభ)ను ప్రారంభించింది ఎవరు?
1) రాజా రామమోహన్‌రాయ్
2) దేవేంద్రనాథ ఠాగూర్ 3) కేశవ చంద్రసేన్
4) ఈశ్వరచంద్ర విద్యాసాగర్

జవాబులు

1-4	13-1	25-1	37-3	49-1
2-4	14-2	26-3	38-4	50-2
3-3	15-2	27-3	39-3	51-2
4-1	16-4	28-1	40-2	52-1
5-1	17-1	29-2	41-3	53-4
6-2	18-3	30-3	42-2	54-2
7-1	19-2	31-3	43-2	55-4
8-4	20-2	32-4	44-1	56-1
9-3	21-4	33-4	45-2	57-2
10-2	22-3	34-1	46-2	58-3.
11-3	23-2	35-4	47-4	
12-2	24-3	36-4	48-1	

1. Recently State-owned oil firms IOC, BPCL and HPCL signed an agreement to jointly set up the world's largest refinery and petrochemical complex in:
   a) Maharashtra b) Gujarat
   c) Rajasthan d) Karnataka
2. Recently in an attempt to reduce the number of deaths of endangered wildlife in Thar Desert, new "rescue wards" have come up in the far-flung rural areas of Jodhpur. Thar Desert does not lie in:
   a) Gujarat b) Haryana
   c) Madhya Pradesh d) Punjab
3. Recently Reserve Bank of India has put which bank under prompt corrective action (PCA) due to a sharp increase in bad loans?
   a) Union Bank of India
   b) Central Bank of India
   c) United Bank of India d) IDBI Bank
4. Recently India has decided for the first time to place a dedicated cell to promote investments of which country in India?
   a) Canada b) USA
   c) Australia d) Russia
5. The National Physical Laboratory (NPL), part of the Council of Scientific & Industrial Research and the only agency in India that is authorised to maintain Indian Standard Time (IST). It is located in:
   a) Mumbai b) Allahabad
   c) New Delhi d) Kolkata
6. Recently a team of experts at the Indian Institute of Technology - Kharagpur has fashioned a hybrid material based on silk protein called:
   a) Silk Lyptonn b) Silk Fibroin
   c) Silk Ranyon d) Silk Tinyton
7. Recently the Ministry of Health and Family Welfare has launched 'IDCF' in order to intensify efforts to reduce child deaths due to:
   a) Diphtheria b) Tuberculosis
   c) Diarrhoea d) Tetanus
8. Who has been appointed as India's ambassador to the European Union (EU) in June 2017?



   a) Gaitri Issar Kumar
   b) Ajit Vinayak Gupte
   c) Reenat Sandhu
   d) Ranjan Deepak
9. The government is set to roll out the 'Mission Parivar Vikas' programme to improve family planning services in how many districts of India?
   a) 56 b) 78 c) 104 d) 146
10. Name the 1st Indian woman who has been elected as member of International Tribunal for the Law of the Sea (ITLOS)?
    a) Sumedha Puri b) Anandita Razdan
    c) Koel Agrahari d) Neeru Chadha
11. Recently Anglo American's diamond unit De Beers launched the world's largest diamond exploration vessel off the coast of:
    a) South Africa b) Chile
    c) Namibia d) Egypt
12. Recently the Asian Infrastructure Investment Bank (AIIB) approved it's first-ever equity investment, worth .... to catalyze private capital for infrastructure projects in India.
    a) $ 70 million b) $110 million
    c) $150 million d) $230 million
13. Who was the first Indian woman driver competed in one of the highest classes of Formula racing in the country at the upcoming JK Tyre-FMSCI National racing championship?



    a) Radha Menon b) Aprajita Sehgal
    c) Mira Erda d) Ritu Das

★ Which among the following space organizations revealed 10 new rocky, Earth-sized planets that could potentially have liquid water and support life in June 2017? *Ans: c*
   a) Indian Space Research Organisation (ISRO)
   b) Japan Aerospace Exploration Agency (JAXA)
   c) National Aeronautics and Space Administration (NASA)
   d) Russian Federal Space Agency (RFSA)

ప్రతిభ

Tiger State of India is...

14. According to the study by UK-based Money Super Market what is the present rank of India in survey of nations with the lowest global environmental impact?
    a) 34th b) 46th c) 57th d) 75th
15. Who is not among the three countries that will participate in Malabar 2017, a joint mid-summer exercise aimed at addressing shared threats to maritime security in the Indo-Asia Pacific region?
    a) Japan b) USA
    c) Indonesia d) India
16. David Grossman has won the Man Booker International Prize for his novel "A Horse walks into a bar". David Grossman belongs to:



    a) Uganda
    b) Canada
    c) Australia d) Israel
17. Recently the government, through a notification amending a prevention of money laundering law, has made it mandatory to provide Aadhaar to open a bank account and to conduct a transaction of .... or more.
    a) Rs.20,000 b) Rs.50,000
    c) Rs.1,00,000 d) Rs.2,50,000
18. According to Environment Minister Dr. Harsh Vardhan, India is committed to achieve Land Degradation Neutrality by the year:
    a) 2020 b) 2025 c) 2030 d) 2050
19. Recently which of the following country ratified automatic exchange of financial account information with India and 40 other jurisdictions to facilitate immediate sharing of details on suspected black money?
    a) Belarus b) Switzerland
    c) Russia d) USA
20. In order to boost G&J sector in the region Gem & Jewellery Training Institute, a first of its kind in Southern India is to be set up in:
    a) Kochi b) Palakkad
    c) Udupi d) Mangalore
21. In an attempt to keep India's regional navigation satellite system fully operational, ISRO is preparing to launch a back-up for IRNSS-1A, one of the seven satellites in the constellation. What is the name of its regional navigation satellite system?
    a) GAGAN b) NavIC
    c) Galileo d) None of the above
22. Recently which of the following countries's scientists have found that using blue-green algae and light to trigger photosynthesis could help treat cardiac disease, the top cause of death globally?
    a) Japan b) Germany
    c) USA d) China
23. Recently P.N.Bhagwati passed away. He was the:
    a) Former Chief Election Commissioner of India
    b) Former Chief Justice of India
    c) Former Indian cricket test team captain
    d) First Chief Information Commissioner of India

Current Affairs

24. Gorkha Janmukti Morcha has been in the news, because it has been campaigns for the creation of a separate state Gorkhaland within India, out of districts in the north of which of the following states of India?
    a) Tamil Nadu b) West Bengal
    c) Uttar Pradesh d) Madhya Pradesh
25. Dr. Mahesh Sharma, Minister of State (Independent charge) for Culture & Tourism launched the implementation of the "National Mission on Cultural Mapping of India' at:
    a) Mathura, Uttar Pradesh
    b) Chitradurga, Karnataka
    c) Tiruchirapalli, Tamil Nadu
    d) Kurnool, Andhra Pradesh
26. How many new Post Office Passport Seva Kendras (POPSKs) has been launched by Government of India in June 2017?
    a) 50 b) 149 c) 100 d) 500
27. Which is the country's first public transport system to reserve jobs for members of the third gender people in June 2017?
    a) Kolkata Metro b) Hyderabad Metro
    c) Kochi Metro d) Delhi Metro
28. Sardar Sarovar Dam is being built on which of the following rivers?
    a) Tapi b) Krishna
    c) Narmada d) Godavari
29. Which of the following states of India is poised to fortify its position as the "Tiger State of India" with major reserves indicating an increase in the tiger population as per the annual census completed recently?
    a) Karnataka b) Assam
    c) Gujarat d) Rajasthan
30. The Indian Space Research Organisation (ISRO) has progressed to the testing of subsystems in the development of a semi-cryogenic engine for rockets with heavier payload capacity. The semi-cryogenic engine uses a combination of which of the following as propellants?
    a) Liquid oxygen (LOX)
    b) Refined kerosene (Isrosene)
    c) Solid lithium (SLM)
    d) Both (a) and (b)
31. Who among the following won the doubles title in the $60,000 ITF women's tennis tournament in June 2017?
    a) Prarthana Thombare and Kotomi Takahata
    b) Prarthana Thombare and Natcharee Teerachodjiranon
    c) Prarthana Thombare and Yu-Yun Li
    d) Prarthana Thombare and Natasha Sengphrachanh

32. Right to Information Act reveals that the Election Commission of India had ordered registration of FIR against the Chief Minister and others for alleged electoral malpractices during the Dr. Radhakrishnan Nagar by-election of which of the following states?
    a) Tamil Nadu b) West Bengal
    c) Goa d) Karnataka
33. A Street in Thuruthi ward of Kasaragod municipality that was recently named 'Gaza', a reference to the disputed strip of land between which of the following countries?
    a) Israel and Egypt b) Israel and Syria
    c) Israel and Libya d) Israel and Jordon
34. Which among the following Palaces has becomes first Indian building to get trademark in June 2017?
    a) Mysore Palace b) Taj Mahal Palace
    c) Nizam Palace
    d) Raja Maharanjith Singh Palace
35. The 106th Session of International Labour Conference (ILC) was held from 5-16th June 2017 in:
    a) USA b) South Africa
    c) Switzerland d) Norway
36. How many member countries are there in the Asian Infrastructure Investment Bank?
    a) 80 b) 10 c) 50 d) 40
37. Reserve Bank of India said its internal advisory committee (IAC) had identified 12 accounts, which account for .... % of non-performing assets of the Indian banking system for immediate resolution under the Insolvency and Bankruptcy Code (IBC).
    a) 30 b) 25 c) 20 d) 15
38. The 'Make in India' initiative unveiled by Prime Minister Narendra Modi in 2014, provided the supply side intervention(s) of which of the following?
    a) FDI reforms
    b) Ease of doing business
    c) Scaling up physical infrastructure and competitive federalism
    d) All of the above
39. Which among the following country's cricket team has won its maiden ICC Champion Trophy in June 2017?
    a) India b) England
    c) Pakistan d) South Africa
40. Who among the following won the Indonesia Open men's singles trophy in June 2017?
    a) Sai Praneeth b) Son Wan Ho
    c) Kidambi Srikanth d) Kazumasa Sakai

Key

1-a	10-d	19-b	28-c	37-b
2-c	11-c	20-c	29-a	38-d
3-b	12-c	21-b	30-d	39-c
4-d	13-c	22-c	31-a	40-c
5-c	14-d	23-b	32-a	
6-b	15-c	24-b	33-a	
7-c	16-d	25-a	34-b	
8-a	17-b	26-b	35-c	
9-d	18-c	27-c	36-a	

నగరపాలికకు ఆధునిక సదుపాయాలతో భవనం

15న సీఎం చేతుల మీదుగా ప్రారంభానికి ఏర్పాట్లు


రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన కార్యాలయ భవనం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నూతన భవనాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరంలోనూ పర్యటించనున్నారు. మున్సిపల్ కార్యాలయంతోపాటు ఇప్పటికే నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న అర్బన్‌పోలీస్ జిల్లా కార్యాలయం, వై-జంక్షన్ వద్ద సాంఘిక సంక్షేమ శాఖ నూతన వసతి గృహం నిర్మాణం పూర్తి కావడంతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు నిర్ణయించారు. ప్రధానంగా నగరపాలకసంస్థ కార్యాలయం సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని గత కొంతకాలంగా ఆయన ఆదేశాల కోసం నిరీక్షిస్తున్నారు. త్వరలో సీఎం పర్యటన నేపథ్యంలో భవనం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ పాత కార్యాలయం శిథిలస్థితికి చేరడంతో నూతన కార్యాలయం నిర్మాణం చేపట్టారు. ఇప్పటి వరకూ రూ.10 కోట్లకు పైగా ఖర్చు చేశారు. 2012లో అప్పటి మున్సిపల్ శాఖామంత్రి మహీధర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పట్లో రూ.6.60 కోట్లను కేటాయించారు. ఆ తర్వాత నిర్మాణ ప్రక్రియ ఆలస్యం కావడంతో ఖర్చు పెరిగింది. అయితే విశాఖపట్నం నగరపాలకసంస్థ కార్యాలయం తప్పితే రాష్ట్రంలో 13 జిల్లాల్లో అతిపెద్ద భవనంతోపాటు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భవనం నిర్మాణం చేపట్టారు. అన్ని శాఖలు ఒకే భవనంలో వచ్చే విధంగా నిర్మాణం చేపట్టారు. మధ్యలో కౌన్సిల్ జరిగే భవనాన్ని పూర్తి విదేశీ టెక్నాలజీని వినియోగించారు. ఆధునిక ఫర్నీచర్, కంప్యూటరీకరణ, వివిధ కార్యకలాపాలపై వచ్చే ప్రజలకు సౌకర్యవంతమైన సమాచారం అందించే ఏర్పాట్లు చేశారు.

అక్టోబరు నెలాఖరుకు ఎత్తిపోతల పథకాన్ని సిద్ధం చేయాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా


ఆయకట్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

మలికిపురం, న్యూస్‌టుడే : మలికిపురం మండలంలో ఏపీఎస్ఐడీసీ ఆధ్వర్యంలో రూ. 30.84 కోట్ల ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులతో చేపడుతున్న శంకరగుప్తం ఎత్తిపోతల పథకాన్ని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా గురువారం పరిశీలించారు. పంప్ హౌస్, రైతుల సమావేశ మందిరం, రిజర్వాయర్ తదితర పనులను ఆయన చూసి, పథకం ద్వారా ఎన్ని ఎకరాలకు నీరు అందుతుంది, ఎంత మంది రైతులకు ఉపయోగపడుతుందనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా శంకరగుప్తం, చింతలమోరి గ్రామాల్లోని 2,960 ఎకరాలకు సాగునీరందుతుందని ఏపీఎస్ఐడీసీ ఈఈ టి.ఎల్.నరసింహం వివరించారు. ఇందులో ఎస్సీ సొసైటీలకు సంబంధించి 1254 మంది రైతులకు చెందిన 1054 ఎకరాలున్నాయన్నారు. పథకానికి అవసరమైన విద్యుత్తు సదుపాయం కల్పించేందుకు స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు పనులు కూడా చురుగ్గా జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయకట్టు మ్యాప్‌ను పరిశీలించి, పథకాన్ని ఆక్టోబరు నెలాఖరుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. పథకానికి సంబంధించి పైపులైను పనులు దాదాపు పూర్తయ్యాయని, నీటిని విడుదల చేసే 53 డిస్ట్రిబ్యూషన్ పాయింట్లకుగాను ఇంకా 8 నిర్మించాల్సి ఉందని నరసింహం చెప్పారు. వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. సొసైటీకి సంబంధించిన 80 ఎకరాలకు కూడా సాగునీరందేలా ఎత్తిపోతల ఆయకట్టులో చేర్చాలని పథకం కమిటీ ఉపాధ్యక్షుడు దొడ్డా వెంకటపతి కలెక్టర్‌ను కోరారు. దీనికి స్పందించిన ఆయన ఆ దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇళ్ల నుంచి మురుగునీటిని వదిలేయడం వల్ల పంట కాలువలు కలుషితమై చేలు దెబ్బతింటున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పంట చేల మధ్య రొయ్యల చెరువులు తవ్వుతున్నారని, దీనివల్ల పరిసరాల్లోని భూములు చౌడుబారే ప్రమాదముందని కొంతమంది రైతులు వినతిపత్రం అందజేశారు. నిబంధనలకు విరుద్ధంగా రొయ్యల చెరువులు తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్రం పక్క గ్రామాల్లో ఇసుక తవ్వకాలపై కూడా ఫిర్యాదు చేశారు. అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, తహసీల్దారు జి.వి.శేషగిరిరావు, ఎంపీడీవో పీవీవీఎస్‌ఏవీ ప్రసాద్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం కార్పొరేషన్ ఈఈ నర్సిబాబు, డీఈఈ టి.విజయభాస్కర్, ఏఈ పి.సత్యనారాయణలు రైతులతో సమావేశమై పథకం పనులు, అందించాల్సిన సహకారంపై చర్చించారు. సర్పంచి వీబీఎస్ గోపాలరావు, అడబాల యుగంధర్, రాపాక ఆనందకుమార్, వెంకటపతి, రైతులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు


ఎత్తిపోతల నుంచి నీరు విడుదల చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయ్‌రామరాజు

చీపురపల్లి(సీతానగరం), న్యూస్‌టుడే: పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఏలేరు జలాశయానికి ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీరు విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ విజయ్‌రామరాజు గురువారం సీతానగరం మండలంలోని గండికోట-చీపురుపల్లి వద్ద నీరు విడుదల అయ్యే ప్రాంతాన్ని, జలవనరులశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతానగరం డిగ్రీ కళాశాల వద్ద ముఖ్యమంత్రి హెలీకాప్టర్ దిగి, రోడ్డు మార్గంగుండా పురుషోత్తపట్నం పంపుహౌస్ వద్దకు చేరుకుని నీటిని విడుదల చేస్తారన్నారు. ఆ నీరు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న గండికోట డిశ్చార్జింగ్ పాయింట్ వద్ద బయటకు విడుదల అయ్యేసరికి మరో 20 నిమిషాలు పడుతుందన్నారు. ఆ లోపు ముఖ్యమంత్రి తిరిగి సీతానగరం వచ్చి అక్కడ మళ్లీ హెలీకాప్టర్ ఎక్కి, గండికోటకు సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద దిగుతారన్నారు. అయితే అదే సమయంలో మంత్రులు, ఉన్నతాధికారులంతా రోడ్డు మార్గంగుండా గండికోట వద్దకు చేరుకోవాల్సి ఉండడంతో అక్కడికి వెళ్లే రహదారుల పరిస్థితిని ఆర్అండ్‌బీ అధికారులు పరిశీలించాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ ఈఈ ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంపుహౌస్ నుంచి ఒక ప్రెజర్‌మైన్ ద్వారా రెండు పంపుల నుంచి 700 క్యూసెక్కుల నీటిని వదులుతామన్నారు. పైపులైనుకు సంబంధించి మరో 100 మీటర్ల పనులు రామచంద్రపురం వద్ద మిగిలి ఉన్నాయని రెండు రోజుల్లోనే పూర్తిచేస్తామని సబ్‌కలెక్టర్‌కు ఈఈ వివరించారు. ఒక మోటారు బిగింపు పనులు పూర్తిచేస్తున్నామని మరో మోటారు పనులను శుక్రవారం మొదలుపెడతామన్నారు. కార్యక్రమంలో సీతానగరం తహసీల్దారు చంద్రశేఖరరావు, రెవెన్యూ ఉద్యోగులు రమేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మెట్టలోనే ముఖ్యమంత్రి సభ

సీతానగరం: గోదావరి, ఏలేరు అనుసంధానంలో భాగంగా సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుంచి ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగు నీరు విడుదల చేసే సమయంలో బహిరంగసభను మెట్ట ప్రాంతంలోనే చేపట్టాలని అధికారపార్టీ ప్రజాప్రతినిధులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఎత్తిపోతల పథకం పురుషోత్తపట్నంలో ఉన్నా సాగునీరు అంతా మెట్ట, ఏలేరు ఆయకట్టు భూములకే వెళ్లనుండడంతో ఆ ప్రాంతం రైతాంగం కోసం అక్కడే బహిరంగ సభ పెడితే బాగుంటుందని మెజార్టీ ప్రజాప్రతినిధుల ఆలోచనగా ఉన్నట్లు తెలిసింది. రాజానగరం శాసనసభ్యుడు పెందుర్తి వెంకటేష్ కూడా ఇదే అభిప్రాయాన్ని మంత్రులకు తెలియజేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జగ్గంపేట లేదా ప్రత్తిపాడు ప్రాంతాల్లో సభను ఏర్పాటు చేసేలా మంత్రులు స్థానిక నేతలకు సూచించినట్లు తెలిసింది.

పర్యావరణ గణపతులకు ఉచిత లడ్డూలు



వివరాలు వెల్లడిస్తున్న సురుచి సంస్థ అధినేత మల్లిబాబు

తాపేశ్వరం, (మండపేట రూరల్), న్యూస్‌టుడే: జిల్లాలో గణపతి నవరాత్రుల్లో మందిరాల వద్ద 2 అడుగులు మించి మట్టి వినాయకులను నెలకొల్పితే ఉచితంగా 5 కిలోల లడ్డూలను అందిస్తామని తాపేశ్వరం కాజా సంస్థ సురుచి ఫుడ్స్ అధినేత పోలిశెట్టి మల్లిబాబు తెలియజేశారు. సురుచి కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేలా, నిర్వాహకులను ప్రోత్సహించేందుకు లడ్డూలను ఉచితంగా అందచేస్తున్నామన్నారు. గతంలో భారీ లడ్డూ తయారుచేసినందుకు గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్నామన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని మట్టి వినాయకుల మందిరాలతో పాటు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ సమీపంలోని పూరీ జగన్నాథస్వామి దేవస్థానానికి 100 కేజీల లడ్డూ, ఫిల్మ్ నగర్‌లోని వినాయకుడికి 500 కేజీల లడ్డూను, ఖైరాతబాద్ వినాయకుడికి 5కేజీల లడ్డూలను సమర్పిస్తామన్నారు. బిక్కవోలు సిద్ధి వినాయకునికి, అయినవిల్లి వినాయకునికి, రామచంద్రపురం ధఫేదారు వినాయుడికి 50 కేజీల లడ్డూలను ఉచితంగా సమర్పిస్తామన్నారు. అమెరికాలో వర్జినీయాలో తెలుగు వారి వినాయక మందిరంలో ఏర్పాటుచేసే వినాయకుని 500 కేజీల లడ్డూకు తమ సంస్థ ఇక్కడినుంచి సాంకేతిక సహకారం అందిస్తున్నట్లు వెల్లడించారు. మట్టి విగ్రహాలను ఏర్పాటుచేసే మందిరాల నిర్వాహకుల కోసం గాను తమ కార్యాలయం వద్ద ఈనెల 11 నుంచి 22 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.


జగ్గంపేటలో ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించే స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ, ఆర్డీవో విశ్వేశ్వరరావు తదితరులు

15న సీఎం బహిరంగ సభ

ఎమ్మెల్యే నెహ్రూ

జగ్గంపేట: ఈనెల 15న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లాకు రానున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గురువారం జగ్గంపేటలో ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించే ప్రాంతాన్ని అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానిక గోకవరం రోడ్డులో పోలవరం కాలువ సమీపంలో ఖాళీ స్థలంలో బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. 15న పురుషోత్తపట్నం స్టేజ్1 పథకాన్ని ప్రారంభించిన అనంతరం జగ్గంపేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, ర.భశాఖ డీఈఈ సూర్యప్రకాశరావు, మండల పరిషత్తు ఉపాధ్యక్షులు మారిశెట్టి భద్రం, ఏఎంసీ ఛైర్మన్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.